## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:190 | మంగళవారం ఫిబ్రవరి 3, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## భారత్‌పై మస్క్ పోస్ట్..

### రాహుల్ గాంధీకి చురకలు





ప్రపంచ వృద్ధికి భారత్ చోదకశక్తిగా ఉందంటూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పెట్టిన పోస్ట్‌పై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ప్రపంచ జీడీపీ వృద్ధి రేటులో భారత్.. అమెరికా కంటే ముందున్నట్లు మస్క్ షేర్ చేసిన గణాంకాలను ఆమె ఉదహరించారు. ప్రపంచ జీడీపీ వృద్ధి రేటులో చైనా 26 శాతం వాటాను అందిస్తుండగా.. భారత్ 17 శాతం వాటాను, అమెరికా 9.9 శాతం వాటాను కలిగిఉందన్నారు. 43 శాతం వృద్ధి రేటు చైనా, ఇండియా ఆర్థిక వ్యవస్థల నుంచే వస్తోందని పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనడానికి ఇదో చక్కటి ఉదాహరణ అని వివరించారు. 2లో..

## 'చీర'పై చర్చ..

### ఇదే ప్రశ్న వారినెందుకు అడగరు?: నిర్మలా సీతారామన్



ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ రోజు నేను ఏం ధరించబోతున్నాననే ప్రశ్నలు తనకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బడ్జెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బడ్జెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు. 2లో..

## సిల్వర్ ఈటీఎఫ్‌ల్లో అదే సీన్.. మరో 19% పతనం

సిల్వర్ ఈటీఎఫ్‌ల పతనం కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర భారీగా పతనం అయిన నేపథ్యంలో ఆ ప్రభావం వెండి ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల మీద కూడా పడింది. 2లో..




## ఎన్టీఆర్ జిల్లాలో హనీట్రాప్.. మహిళ అరెస్టు



తిరువూరు: ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఓ వ్యక్తిని హనీట్రాప్ మాయలో పడేసి మోసం చేసిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. తంగెళ్లబీడుకు చెందిన కనపర్తి రేణుక అనే మహిళ అమ్మాయిల ఫొటోలు చూపించి హనీట్రాప్‌కు పాల్పడుతోంది. ఈ క్రమంలోనే మాధవరావు అనే వ్యక్తిని పిలిచి ఉంగరం, రూ.5వేలు లాక్కుంది. అత్యాచారం కేసు పెడతానని బెదిరించి మరో రూ.2లక్షలు డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు తిరువూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మోసం చేసిన రేణుకతో పాటు మరో వ్యక్తిని అరెస్టు చేశారు.

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలపించండి

- బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- బిజెపికి 8మంది ఎంపిలున్నా రాష్ట్రానికి శూన్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు
- జయశంకర్



వివరాలు 2 లో..

## అడ్డంగా సంపాదించి.. అధికార దుర్వినియోగం చేసి



- వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్
- రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు

తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

వివరాలు 2 లో..

## ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు: మంత్రి పొంగులేటి



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఒక్కో ఇటుక పేర్చుకుంటూ సంక్షోభం నుంచి గట్టెక్కుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం.. ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతోందని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన ఇలా అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాయన్నారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆధునీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ మార్పులను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ప్రజా సంబంధాల శాఖ పాత్ర అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వేగవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమాచార శాఖ అధికారులకు మంత్రి సూచించారు.

## అన్నింటికీ నేనే మాట్లాడాలా..? జనసేన నేతలపై పవన్ ఆగ్రహం

మంగళగిరి: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన జనసేన కార్యవర్గ సమావేశంలో పవన్ మాట్లాడారు. కల్తీ లడ్డూ వ్యవహారంపై పార్టీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు."లడ్డూ వ్యవహారంలో వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదు? అన్నింటికీ నేనే మాట్లాడితే ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నది ఎందుకు..? వైకాపా నేతల ట్రాప్‌లో చిక్కుకోవద్దు. మీపై, మీ కుటుంబ సభ్యులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు.. జాగ్రత్త! జనసేన నేతలు మాత్రం సిద్ధాంతపరంగా, సబ్జెక్ట్ పరంగానే మాట్లాడాలి. విమర్శలకు విషయంతోనే సమాధానం చెబుదాం. మహిళల విషయంలో పార్టీ శ్రేణులు మరింత జాగ్రత్తగా ఉండాలి. మహిళలకు మీ చేయి తగిలినా రేప్ చేశారని వైకాపా నేతలు ప్రచారం చేస్తారు" అని పవన్ అన్నారు. 2లో..



## బడ్జెట్‌పై వైకాపా నేతలకు కనీస అవగాహన లేదు: భాజపా ఎంపీ పురందేశ్వరి

దిల్లీ: బడ్జెట్‌పై కనీసం అవగాహన లేనివారే విమర్శలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ భాజపా ఎంపీలు పురందేశ్వరి, సీఎం రమేశ్ ఆక్షేపించారు. దిల్లీలో బడ్జెట్‌పై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మతో కలిసి ఎంపీలు మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌పై వైకాపా సహా విపక్షాల ఆరోపణలను ఖండించారు. బడ్జెట్‌తో ఏపీకి కలిగే ప్రయోజనాలను వివరించారు. "ప్రతిపక్ష నేతలు బడ్జెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోలేదు. పోలవరానికి రూ. 3,300 కోట్లకుపైగా నిధులను కేంద్రం కేటాయించింది. అమరావతిలో మౌలిక వసతుల కోసం రూ.400 కోట్లు ఇవ్వనుంది. 15వ ఆర్థిక సంఘం రికమెండేషన్‌ను కొనసాగిస్తూ రూ. 63 వేల కోట్ల ప్రయోజనాలు రానున్నాయి. 16వ ఆర్థిక సంఘం గ్రాంట్ ప్రకారం రూ.1.04 లక్షల కోట్ల రికమెండేషన్‌ను స్వీకరిస్తున్నట్లు బడ్జెట్‌లో ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్థానిక సంస్థల్లో రోడ్ల నిర్మాణం, 2లో..



## తెలుగు రాష్ట్రాల్లో పులి సంచారం కలకలం

- కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ప్రచారం
- తొర్రేడులో పులిజాడతో ప్రజల భయాందోళన
- అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల హెచ్చరిక
- పులిని పట్టుకునేందుకు బోను, సిసి కెమెరాల ఏర్పాటు



రాజమహేంద్రవరం మండలంలోని తొర్రేడులో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పెద్దపులి దాడిలో మృతి చెందిన రెండు ఆవులు, దూడ కళేబరాలను వారు గుర్తించారు. పెద్దపులిని పట్టుకునేందుకు తొర్రేడు తోటల్లో పులిబోను, ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. 2లో..

## రత్నాలత కుటుంబాన్ని పరామర్శించిన జానకిరామ్ కుటుంబ సభ్యులు



వైద్య ఆరోగ్య సిబ్బంది రత్నాలత అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపిన మాజీ సర్పంచ్ జానకిరామ్,వైద్య సిబ్బంది సుజాత వారి కుటుంబ సభ్యులు పరామర్శించడం జరిగింది.

## CMRF చెక్ ని అందజేసిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



చేగుంట మండలం అన్నంతసాగర్ గ్రామం మెండే సుజిత్ కుమార్ కి దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి చొరవతో వచ్చిన 60000 రూపాయలు CMRF చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎ.శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ ఏ ఎం సి డైరెక్టర్ ఎండీ మొజమిల్ కొండి శ్రీనివాస్,ఎఎంసి డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు, బాల్ రెడ్డి, పాల్గొన్నారు

## 13 వ వార్డ్ లో జోరుగా బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



పరిగి మున్సిపల్ పరిధిలోని 13 వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సమీనా మీర్ తాహేర్ అలీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో 13 వార్డ్ అధ్యక్షులు నరేందర్, సయ్యద్ సిద్దిక్, శ్రావణ్ కుమార్, శివ, ఇంద్ర, సురేష్, మజర్, సల్మాన్, శ్రీకాంత్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## 13వ వార్డులో జోరుగా బిజెపి ఇంటింట ప్రచారం

పరిగి మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డు బీజేపీ అభ్యర్థి అనూష బాబ్జి ఎన్నికల ప్రచారం లో భాగంగా 13 వ వార్డులోని బీసీ కాలనీ లో ప్రచారం నిర్వహించి బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యగలరని ఓటర్లను కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో మహిళా మోర్చా నాయకురాలు కావలి లక్ష్మి, బీజేపీ యువనాయకులు కంకంటి ఆనంద్, బీజేపీ పార్టీ యువకులు ఉదయ్ కిరణ్,శివప్రసాద్ , అఖిల్, శివకృష్ణ, శివకుమార్, కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్‌పై వైకాపా నేతలకు కనీస అవగాహన లేదు: భాజపా ఎంపీ పురందేశ్వరి

మొదటిపేజీ తరువాయి

మౌలిక సదుపాయల కోసం నిధులు వస్తాయి" అని పురందేశ్వరి తెలిపారు.

"బడ్జెట్ గురించి వైకాపా నేతలకు ఏం తెలియదు. అధికారంలో ఉన్నప్పుడు దాచుకోవడం, దోచుకోవడమే వారికి తెలుసు. కూటమి ప్రభుత్వం ఎలా ముందుకెళ్తుందో ప్రజలకు తెలుసు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి చాలా ప్రయోజనాలు రానున్నాయి. టెక్నాలజీ, గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుల ప్రయోజనాల్లో ఎక్కువగా ఏపీకే కలగనున్నాయి." అని సీఎం రమేశ్ తెలిపారు.

వాస్తవాలు పరిశీలించాలి: కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

"బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత దక్కింది. ఏప్రిల్ 1 నుంచి వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుంది. దీనికి భారీగా నిధులు కేటాయించారు. వాస్తవాలను పట్టించుకోకుండా వక్రీకరించడం సరికాదు" అని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అన్నారు.

## సిల్వర్ ఈటీఎఫ్‌ల్లో అదే సీన్.. మరో 19% పతనం

మొదటిపేజీ తరువాయి

సిల్వర్ ఈటీఎఫ్‌ల పతనం కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర భారీగా పతనం అయిన నేపథ్యంలో ఆ ప్రభావం వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల మీద కూడా పడింది. శుక్రవారం 20 శాతం వరకు పతనం కాగా.. సోమవారం మరో 19 శాతం మేర పతనం అయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్లకు ఇటీవల కాసుల వర్షం కురిపించిన సిల్వర్ ఈటీఎఫ్‌లు పడిపోవడంతో మదుపర్లు ఆందోళన చెందుతున్నారు.దేశీయ మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో కిలో వెండి మార్చి కాంట్రాక్టు ధర రూ.2.27 లక్షల వద్ద కొనసాగుతోంది. గురువారం ఇది రూ.4,20,048 వద్ద జీవన కాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. గరిష్ఠాలతో పోలిస్తే కిలో వెండి విలువ దాదాపు రూ.2 లక్షల మేర పతనం అయ్యింది. దీంతో సిల్వర్ ఈటీఎఫ్‌లు క్షీణించాయి.

గుడ్‌న్యూస్.. మరింత పడిన బంగారం, వెండి ధరలు

టాటా సిల్వర్ ఈటీఎఫ్ 19.15 శాతం, ఎస్‌బీఐ సిల్వర్ ఈటీఎఫ్ 14.98, ఆదిత్య బిర్లా న్ లైఫ్ ఈటీఎఫ్ 14.6 శాతం చొప్పున పతనం అయ్యాయి. గ్రో సిల్వర్ ఈటీఎఫ్ 16.17 శాతం, జెరోదా సిల్వర్ ఈటీఎఫ్ 15.41 శాతం, నిప్పాన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ 15.69, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సిల్వర్ ఈటీఎఫ్ 14.05 శాతం, కోటక్ సిల్వర్ ఈటీఎఫ్ 17.38 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ సిల్వర్ ఈటీఎఫ్ 16.65 శాతం, మోతీలాల్ ఓస్వాల్ సిల్వర్ ఈటీఎఫ్ 16.02 చొప్పున పతనం అయ్యాయి. డాలర్ విలువ పెరగడం, ట్రెజరీ బాండ్లపై రాబడి పెరగడం.. అదే సమయంలో మదుపర్ల లాభాల స్వీకరణతో వెండి ధరలు క్షీణిస్తున్నాయి.

## అడ్డంగా సంపాదించి.. అధికార దుర్వినియోగం చేసి

మొదటిపేజీ తరువాయి

అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

## రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ÷ూజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ ప్రక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం,

## భారత్‌పై మస్క్ పోస్ట్..

మొదటిపేజీ తరువాయి

ఓవైపు భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్ష నేతలు మాత్రం దేశ ఆర్థిక పరిస్థితులపై విదేశాల్లో తప్పుడు ప్రచారాలు, ప్రకటనలు చేస్తున్నారని నిర్మలా సీతారామన్ రాహుల్ గాంధీని దుయ్యబట్టారు. త్వరలో చైనాను కూడా దాటి మరింత ముందుకువెళ్లడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**భారత్‌ను తక్కువ చేసి.. మాట్లాడొద్దు: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు**

విదేశీ పర్యటనల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్‌ను కించపరిచేలా మాట్లాడతారని.. అది ఏమాత్రం సరైన చర్య కాదని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రతిపక్ష నేతకు చురకలు అంటించారు. భారత్‌ది మృత ఆర్థిక వ్యవస్థ అని గతంలో రాహుల్ చేసిన విమర్శలను ఆయన ప్రస్తావించారు. తాను సాధారణంగా విదేశీయులు చేసే పోస్టులపై స్పందించనని.. కానీ ఓ బాధ్యత గల పౌరుడి స్థానంలో ఉండి.. దేశాన్ని ఇతరుల ముందు తక్కువ చేసి మాట్లాడొద్దని రాహుల్‌కు తెలిపేందుకే మస్క్ పోస్టుపై స్పందిస్తున్నట్లు తెలిపారు.

## 'చీర'పై చర్చ.. ఇదే ప్రశ్న వారినెందుకు అడగరు?: నిర్మలా సీతారామన్

మొదటిపేజీ తరువాయి

బడ్జెట్‌లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలపించండి

మొదటిపేజీ తరువాయి

రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవుతున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సమావేశాల్లోనైనా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ కేంద్రం మళ్ళీ మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వెంటనే స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్టాత్మక సంస్థల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును శ్రీధర్ బాబు ఎండగట్టారు. తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థ వస్తుందని రాష్ట్రం ఎంతో ఆశగా ఎదురుచూసిందని, కానీ బ్జడెట్‌లో దాని ఊసే లేకపోవడం దారుణమన్నారు. అలాగే హైదరాబాద్ నగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విద్యా రంగంలో కేంద్రీయ , నవోదయ విద్యాలయాల కేటాయింపులో కూడా రాష్ట్రానికి మొండిచేయి ఎదురైందని విమర్శించారు. ఐటి , పారిశ్రామిక రంగంలో కీలకమైన సెమీ కండక్టర్ చిప్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తెలంగాణకు కేటాయించడంలో కేంద్రం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని, గతంలోనూ ఇదే జరిగిందని ఆయన గుర్తు చేశారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న లైఫ్ సైన్సెస్ , ఫార్మా పాలసీలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవడం మన పాలనకు నిదర్శనమని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కేంద్రం కూడా తన బాధ్యతను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.

## తెలుగు రాష్ట్రాల్లో పులి సంచారం కలకలం

మొదటిపేజీ తరువాయి



రాజమహేంద్రవరం రూరల్, కోరుకొండ, సీతానగరం మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు డీఈవో సోమవారం సెలవు ప్రకటించారు. పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని ప్రజల్ని, పర్యాటకుల్ని అధికారులు అప్రమత్తం చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి రెండు పెద్ద పులులు జనారణ్యంలోకి వచ్చినట్టు అటవీ అధికారులు భావిస్తున్నారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పులుల సంచారం కలకలం రేపుతున్నాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పులుల సంచారం ఎక్కువైపోయింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుంచి తెలుగు రాష్ట్రాల్లోకి వచ్చిన పులులు అలజడి సృష్టిస్తున్నాయి. మొన్నటి వరకు ఏలూరు జిల్లా ఏజెన్సీని వణికించిన పెద్దపులి ఇప్పుడు తూర్పు గోదావరిలోకి ప్రవేశించింది. నిన్న రాజమహేంద్రవరం రూరల్ తొర్రేడులో పశువులపై దాడి చేసి చంపేసింది. పులి దాడిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మీడియా సమావేశం నిర్వహిస్తుండగా.. వారి వెనకాలే పులి కనిపించింది. పులి సంచారం నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు రాజమండ్రి రూరల్, కోరుకుంట్ల, సీతానగరం మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. పిల్లల్ని బయటకు వెళ్లనీయకుండా జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించింది. ఇక నెల్లూరు జిల్లా దత్తలూరు మండలం నందిపాడులోనూ పెద్దపులి కలకలం సృష్టిస్తోంది. రేమానుకుంట వద్ద స్థానికులకు పెద్దపులి కనిపించింది. దీంతో ఉదయగిరి పరిసర ప్రాంతాలవారు భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెద్దపులి సంచారం.. జనాలతో పాటు ఫారెస్ట్ అధికారుల కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. 15 రోజులుగా ఫారెస్ట్ అధికారులు పెద్దపులిని పట్టుకోవటానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ లాభం లేకుండా పోయింది. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి ఆ పెద్దపులి వచ్చినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. ఈ పెద్దపులి యాదాద్రి భువనగిరితో పాటు సిద్ధిపేట జిల్లా సరిహద్దులోనూ సంచరిస్తోంది. ఇక హైదరాబాద్ శివారు ప్రాంతంలోనూ ఓ పెద్దపులి తిరుగుతున్నట్లు సమాచారం.

# కేసీఆర్‌పై ఉన్న ఆర్థిక, అవినీతి ఆరోపణలపై సీబీఐ,ఈడీతో సమగ్ర విచారణ జరగాలి

**●హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి తీవ్ర విమర్శలు**



ఎల్కతుర్తి, ఫిబ్రవరి 02 (జనసముద్రం)

కేసీఆర్‌పై ఉన్న ఆర్థిక అక్రమాలు, అవినీతి ఆరోపణలపై సీబీఐ, ఈడీ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరగాల్సిందేనని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సిట్ విచారణలో భాగంగా అధికారులు విచారణకు పిలిస్తే, తప్పు చేయనప్పుడు భయమెందుకని ప్రశ్నించారు. కేసీఆర్ అనుచరులు రాస్తారోకోలు,బైక్ ర్యాలీలు చేపట్టడం వెనుక ఉద్దేశ్యం ఏమిటని నిలదీశారు.కేసీఆర్‌ను చట్టాలకు అతీతుడిగా చూపించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు.శిబు సోరెన్, జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, యడ్యూరప్ప వంటి దేశంలోని ప్రముఖ నాయకులే తప్పులకు జైళ్లకు వెళ్లిన సందర్భాలు ఉన్నప్పుడు, తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్దోషి అయితే ప్రజలను రోడ్డెక్కించి రాజకీయ డ్రామాలు చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ధనిక తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని, వేల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారని రంజిత్ రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు ఆ అప్పుల భారాన్ని మోస్తూ ప్రజలకు పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు, ప్రజలకు సంక్షేమ పథకాలు, విద్య,వైద్య రంగాలకు నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతుంటే, అభివృద్ధిని జీర్ణించుకోలేక కేసీఆర్ మరియు ఆయన అనుచరులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. విచారణను ఎదుర్కొనే ధైర్యం లేకనే ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.కేసీఆర్ పాలనలో జరిగిన దోపిడీ, అవినీతి నిజాలు బయటపడాలంటే కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం అన్నింటినీ గమనిస్తోందని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు రాజకీయ బుద్ధి చెప్పడం ఖాయమని జోస్యం చెప్పారు.చట్టాన్ని తప్పించుకోవాలని ఎంత ప్రయత్నించినా చివరికి న్యాయం గెలుస్తుందని, కేసీఆర్ అయినా సరే చట్టం ముందు తలవంచక తప్పదని వీరమల్లు రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు.

# డాక్టర్ ఉమ్మగాని ప్రమోద్ కుమార్ రచించిన హీలింగ్ రూట్స్" పుస్తకావిష్కరణ

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 2

మహబూబబాద్ జిల్లా లో పుస్తకావిష్కరణ మహోత్సవం?ఔషధ మొక్కల సమగ్ర సమాచారంతో శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమ్మగాని ప్రమోద్ కుమార్ రచించిన హీలింగ్ రూట్స్" పుస్తకావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రకృతి వైద్య రంగంలో విశేష ప్రాముఖ్యత కలిగిన ఈ పుస్తకాన్ని, విద్యా రంగంలో అగ్రగామిగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల అగ్ర నాయకత్వం అధికారికంగా ఆవిష్కరించడం మనందరికీ గర్వకారణం.

ముఖ్య అతిథులు:

ఆవిష్కర్త: శ్రీ మల్లెంపాటిశ్రీధర్ (చైర్మన్, శ్రీ చైతన్య విద్యాసంస్థలు)

మరియు శ్రీమతి మల్లెంపాటి శ్రీవిద్య (డైరెక్టర్, శ్రీ చైతన్య విద్యాసంస్థలు)

కార్యక్రమ విశేషాలు:

చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లంపటి శ్రీధర్ మరియు డైరెక్టర్ శ్రీమతి మల్లంపటి శ్రీవిద్య దివ్య నాయకత్వంలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది. తరగతి గదులకు పరిమితం కాకుండా, పరిశోధనలను మరియు విజ్ఞానాన్ని ప్రోత్సహించడంలో శ్రీ చైతన్య కుటుంబం చూపుతున్న నిరంతర మద్దతుకు ఈ



కార్యక్రమమే నిదర్శనం. మా అభ్యర్థనను మన్నించి, మమ్మల్ని ఉత్సాహపరిచిన శ్రీధర్ కి మరియు శ్రీవిద్య కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.?ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉన్నతాధికారులు మరియు కీలక ప్రతినిధులు కూడా పాల్గొన్నారు: వర్మ (ఎగ్జిక్యూటివ్ డీన్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలు) బ్రహ్మం ( ఏజీఎం )ప్రకాష్ (ఏజీఎం) గోపాలకృష్ణ (ఏజీఎం )జోనల్ ప్రిన్సిపాల్ శ్రీ రత్నాకర్ ?వీరితో పాటు శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శాస్త్రీయ పరిశోధనల పట్ల మరియు మన భారతీయ మూలికా సంపద పట్ల విద్యాసంస్థకు ఉన్న అంకితభావానికి ఈ కార్యక్రమం ప్రతిబింబంగా నిలిచింది.

# 3 వ వార్డు డోర్ టు డోర్ ప్రచారం లో ఉత్సాహంగా పాల్గొన్న జూపల్లి రమేష్

జనసముద్రంన్యూస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 3 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్నంశెట్టి శ్రీను భారీ మెజార్టీతో గెలిపించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు అశ్వారావుపేట భవిష్యత్ అభివృద్ధికి కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి టింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి గల్లీ, ప్రతి వీధి సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి నమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమై మాట్లాడటం, వారి బాధలను వినడం జరిగింది.ఈ సందర్భంగా ప్రచార సమయంలో వార్డు ప్రజలు త్రాగునీటి నమస్య, సీసీ రోడ్ల లేమి, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, వీధి దీపాల కొరత, పారిశుధ్య



లోపాలు వంటి సమస్యలను జూపల్లి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని, మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 వ వార్డు అభివృద్ధిలో ముందుండే వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ. మాట ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ ఇది.3 వ వార్డులో అభివృద్ధి జరగాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే, ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండే నాయకత్వం అవసరం. అలాంటి నాయకుడు చిన్నంశెట్టి శ్రీను నిలుస్తున్నారు. ఆయనకు మీరు ఇచ్చే ఒక్క ఓటు వార్డు అభివృద్ధికి పునాది అవుతుంది అని అన్నారు. అలాగే మహిళలు, పేదలు, యువత, వృద్ధుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జూపల్లి వివరించారు. మహిళలకు ఆర్థిక భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు. సత్యనారాయణ. జూపల్లి ప్రమోద్. ఆకుల శ్రీను. చిన్నంశెట్టి సుబ్బారావు. వేన్నంశెట్టి శీను. చిన్నంశెట్టి నాగేంద్రరావు. చిన్నంశెట్టి నాగు.పసుపులేటి శేఖర్. చిన్న శెట్టి పవన్. చిన్నంశెట్టి శ్రీను. అయినాల స్నేహితు. ఇదిర సాయి. పంచకర్ల సురేష్ బాబు, చిన్నంశెట్టి అప్పారావు. అభిమానులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్కపల్లి లో రసా బసగా మారిన గ్రామసభ





జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2

ఎల్లారెడ్డిపేట అక్కపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు గ్రామసభలో కొన్ని నిర్ణయాలు తీసుకొని బెల్టు షాపులపై నిషేధం గ్రామం నుండి బయటకు ఇసుక కానీ మట్టి కానీ తీసుకుపోరాదని గ్రామ సభలో తీర్మానం చేశారు ఎవరైనా అక్క పెల్లి నుండి బయట విలేజ్ లకు ఇసుక తరలించినట్టు ఎవరైనా చూసి చెబితే 5000 రూపాయలు పారితోషికం ఇస్తామని గ్రామసభలో తీర్మానం చేశారు ఇసుక తీసుకెళ్లిన వారికి 50 వేల రూపాయల జరిమానా విధించనున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు ఉప సర్పంచ్ మందాటి బాబు పాలకవర్గం గ్రామ పంచాయతీ సెక్రెటరీ పవిత్ర గ్రామస్తులు పాల్గొన్నారు

# విద్యార్థులకు వివిధ రకాల వృత్తి నైపుణ్య కళలను మరియు సృజనత్మకతను వెలికితిస్తున్న ప్రథమ్ సంస్థ

**విద్యార్థులకు రెండు రోజుల వివిధ రకాల నైపుణ్య శిక్షణ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 2

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బయ్యారం బాలిక పాఠశాల లో గల పిల్లలకు క్రియేటివిటీ క్లబ్ లో భాగంగా మండల కేంద్రంలోని పాఠశాలలో ఉన్న కొందరు పిల్లలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించడానికి సైన్స్ మరియు వివిధ రకాల థీమ్స్ గురించి అవగాహన కల్పించడానికి

ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించారు. చెన్నై నుండి ఎక్సపర్ట్ స్వాతి ప్రియా విద్యార్థులతో వివిధ రకాల ఎక్సపర్మెంట్స్ చేసి చూపించారు. అనంతరం ప్రథమ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి నిర్వహించిన కార్యక్రమానికి





షాద్ నగర్ సెంటర్ హెడ్ శివదుర్గ ప్రసాద్, క్రియేటివిటీ క్లబ్ కో-ఆర్డినేటర్ తాటి మల్లయ్య స్కూల్, ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్య శాఖ అధికారి లక్ష్మణ్ రావు, లావణ్య, గాయత్రి, పల్లవి, సునీత, శ్రీలత, వనజ, మధు బాబు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయల బృందం, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రిటైర్ మండలం విద్యశాఖ అధికారి పి.దేవేంద్ర చారి ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రిటైర్ మండలం విద్యశాఖ అధికారి పి.దేవేంద్ర చారి మాట్లాడుతూ మా పిల్లలో ఉన్న కళలను మాకు చూపిస్తూ, వారిలో సరికొత్త హంగులతో పిల్లలు మెరుగు పరుచుకుంటున్నారు. ఇలాంటి సృజనాత్మకతను, కళ ను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు చాలా అవసరం అని వివరించారు. ఇంతటి అవకాశాన్ని మా పాఠశాలలో నిర్వహించి, ఇలాంటి చక్కటి అవకాశం అందిస్తున్న జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి ని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2

రాజన్న సిరిసిల్ల

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు

నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే విధంగాచట్ట వ్యతిరేక కార్యక్రమాలు



చేపట్టరాదని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన రాజోలు విద్యార్థులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 2

మహబూబాబాద్ జిల్లా లో

తెలంగాణ రాష్ట్ర సోషల్ స్టడీస్ ఫోరం మరియు గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా స్థాయిలో సోషల్ స్టడీస్ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ గవర్నమెంట్ హై స్కూల్ మహబూబాబాద్ నందు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా కస్తూరిబా పాఠశాలలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ మరియు లోకల్ బాడీ కి చెందిన సుమారు 81 పాఠశాలలు ఇందులో పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా తెలుగు మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ రాజోలు పాఠశాలకు చెందిన ఎలగం విష్ణు ప్రియ జిల్లాస్థాయి ప్రథమ స్థానంలో



నిలువగా, ఇదే పాఠశాలకు చెందిన ఎలగం ఉదయ్ కిరణ్ జిల్లా స్థాయి ఇంగ్లీష్ మీడియం విభాగంలో రెండవ స్థానంలో నిలిచి బహుమతులు మరియు ప్రశంస పత్రాలు అందుకున్నారు. అంతే కాకుండా ఈ నెల 8వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు మహబూబాబాద్ జిల్లా నుంచి వీరు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరికి గైడ్ టీచరుగా సాంఘిక ఉపాధ్యాయుడు ఎం కిషన్ ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో కూడా ఉన్నత ప్రతిభా పాటవాలు ప్రదర్శించాలని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ రాఘవేందర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దామోదర్, మోహన్, బీకుచోహన్, సురేష్ రవికుమార్, రాజేశ్వరి, వసంత, కాశీనాథ్ .భవాని, నరేష్, రజనీ, రాణి, ప్రభాకర్, ప్రకాష్ విద్యార్థులను అభినందించారు.

# ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 02 చేవెళ్ల నియోజకవర్గం

ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు అని ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. దేశ రక్షణా ప్రజల భద్రత రాష్ట్రం భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేయడం నేరం కాదు అన్నారు. అట్లా ఐతే అధికారం లో ఉన్న రేవంత్ రెడ్డి ఇపుడు ఫోన్ ట్యాపింగ్ చేయడా ఆయన చేసేది నేరం కాద,

అన్ని రాష్ట్రాల్లో ఫోన్ ట్యాపింగ్ జరుగుతుంది అక్కడ ఎలాంటి చర్చలు లేవు పరిపాలన చేతగాక ఈలాంటివి చేస్తున్నాడు రేవంత్ రెడ్డి ఆయన టూర్లు తిరగడానికి ప్రజల దృష్టి మలిచే ప్రయత్నం చేస్తున్నారని, ఇది చేత కానీ ప్రభుత్వం ప్రజలకు అంత తెలుసు నీ పతనం మొదలైంది రేవంత్ రెడ్డి అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిరేవుల ప్రజలు




మెచ్చే యాంగ్ డైనమిక్ లీడర్ సి ఎచ్ క్రాంతి కుమార్, బొప్పి ప్రవీణ్,హైతాబాద్ గంగిడి సుదర్శన్ రెడ్డి పాల్గొనారు

# మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ కార్యాలయంలో మెగా 9 టివి క్యాలెండర్ ఆవిష్కరించిన

**●టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2

మహబూబాబాద్ జిల్లా లో అనంతరం టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.మెగా 9 టీవీ వారు ప్రజలకు వారధిగా నిలవాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిరంతరం అందుబాటులో ఉండాలని కోరారు. అనతి కాలంలోనే ప్రజలు మెగా9 టీవీ ని ఆదరించారని, భవిష్యత్తులో మరింత అభివృద్ధిని సాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెగా 9 టీవీ మహబూబాబాద్ జర్నలిస్ట్ ఉమ్మగాని మధు, టియుడబ్ల్యూజే (ఐజేయు)



జిల్లాప్రధానకార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, జిల్లా నాయకులు గాడిపల్లి యాదగిరి, టి యు డబ్ల్యు జే హెచ్ (143) జిల్లా కోకన్వీనర్ శేఖర్, సీనియర్ జర్నలిస్ట్ లు కరుణాకర్, అశోక్, సుధాకర్, నాగరాజు, పూర్ణచందర్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు..

# పెద్దవీడు లో తొమ్మిది దాటిన వీడని పొగమంచు

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 02 షాబాద్ మండలం

ఉదయం దట్టమైన పొగమంచుతో కమ్మేశాయి. తెల్లవారుజాము నుంచి కనిపించిన ఈ పొగమంచు కారణంగా పరిసర ప్రాంతాలు పూర్తిగా పొగతో తలపించేలా కనిపించాయి. రోడ్లు, చెట్లు, భవనాలు పొగమంచు తెర వెనక కనుమరుగు అయ్యాయి. ఊరులో నుండి వెళ్లే స్కూల్ బస్సులు తెగ ఇబ్బంది పడరు పొగమంచు తీవ్రంగా ఉండటం తో. ముఖ్యంగా ఉదయం 8 గంటల వరకు దృశ్యమానత (విజిబిలిటీ) బాగా తగ్గిపోవడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.



# సోమవారం జరిగిన గిరిజన దర్బార్లోప్రభుత్వ సంక్షేమ పథకాలు వివిధ సమస్యలపై గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించిన పి ఓ ఐ టి డి ఎ భద్రాచలం.

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

గిరిజన దర్బార్ లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజన కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ,గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు





వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో జరిగిన తప్పులను సరిదిద్దుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. జూలూరుపాడు మండలం గురువాగు తండా గ్రామానికి చెందిన తులసి సోలార్ విద్యుత్ కనెక్షన్ బోరు మోటారు ఇప్పించుట కొరకు, అశ్వాపురం మండలం మామిళ్ళ వాయి గ్రామానికి చెందిన గిరిజనులు పోడు భూములలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, పెనుబల్లి మండలం విఎంబంజర గ్రామానికి చెందిన లక్ష్మీ, పినపాక మండలం తొగూడెం గ్రామానికి చెందిన పాపమ్మ భూ సమస్యలు పరిష్కరించుట కొరకు, ములకలపల్లి మండలం సీతయ్య గూడెం గ్రామానికి చెందిన సాలమ్మ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించుట కొరకు, సత్తుపల్లి మండలం కాకరపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పోడు పట్టాలు ఇప్పించుట కొరకు, ఏంకూరు మండలం రఘునాధపాలెం గ్రామానికి చెందిన రాధా వ్యవసాయ బోరు మోటర్ ఇప్పించుట కొరకు, చర్ల మండలం సున్నం గుంపు గ్రామానికి చెందిన ఇసుక సొసైటీ మహిళలు ఇసుక సొసైటీ కి సంబంధించిన సమస్యలు పరిష్కరించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీఓ పవర్ వేణు,ఎస్ డిసి ఉదయ్ కుమార్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏ పీ ఓ పవర్ వేణు, పి వి టి జి అధికారి గన్య, మేనేజర్ ఆదినారాయణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, జేడియం హరికృష్ణ, ఎల్ టి ఆర్ డి టి నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది లింగా నాయక్, మోహన్, భార్గవి, రామ్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి మన బోడ శ్రీనివాస్ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 2**





మహబూబాబాద్ మున్సిపాలిటీ 20వ వార్డులో మార్పు కోసం అడుగు పడుతున్నాయి!మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉంది. రాజకీయాల్లో పదవుల కంటే ప్రజా సేవకే ప్రాధాన్యతనిస్తూ, దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, సామాన్యుడి గొంతుకగా నిలిచిన బోడ శ్రీనివాస్ నాయక్.. ఇప్పుడు మీ ముందుకు కౌన్సిలర్ అభ్యర్థిగా వస్తున్నారు. బోడ శ్రీనివాస్ నాయక్ ఈ ప్రాంత నివాసిగా ప్రతి ఒక్కరికీ సుపరిచితులు. ఆయన కేవలం నాయకుడు మాత్రమే కాదు, 20వ వార్డులోని ప్రతి గల్లీ కష్టనష్టాలు తెలిసిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మొదటి నుంచి పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ వస్తున్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా అది డ్రైనేజీ సమస్య కావచ్చు, రోడ్ల పరిస్థితి కావచ్చు.. ముందుండి పోరాడే వ్యక్తిగా ఆయనకు మంచి పేరుంది.

మెరుగైన మౌలిక వసతులు:

వార్డులో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు, రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయడం.అందుబాటులో ఉండే నాయకత్వం: ఏ సమస్య వచ్చినా కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రజల వద్దకే పాలనను తీసుకురావడం.యువతకు అండగా, స్థానిక యువతకు ఉపాధి మార్గాల పట్ల అవగాహన కల్పించడం మరియు క్రీడా ప్రాంగణాల అభివృద్ధి. మహిళా సాధికారత, మహిళా సంఘాలకు మున్సిపాలిటీ ద్వారా అందే ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారులకు అందేలా చూడటం. శ్రీనివాస్ నాయక్ మనలో ఒకరు. మన కష్టాన్ని పంచుకునే వ్యక్తి. రాజకీయం అంటే వ్యాపారం కాదు, అదొక సేవ అని నమ్మే వ్యక్తి. 20వ వార్డు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందాలన్నా, అవినీతి లేని పాలన అందాలన్నా బోడ శ్రీనివాస్ నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మన వార్డు - మన నాయకుడు - మన అభివృద్ధి వార్డు అభివృద్ధికి బాటలు వేద్దాం.. శ్రీనివాస్ నాయక్ ని గెలిపిద్దాం!

బోడ శ్రీనివాస్ నాయక్ ప్రచారంలో జోరు

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీల్లో నిలుస్తున్న వార్డ్ కౌన్సిలర్ బోడ శ్రీనివాస్ నాయక్ ప్రచారం రోజురోజుకు ప్రచారం జోరు అందుకుంటుంది.. ప్రతి ఇంటింటికి వెళుతూ.. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ.. ప్రచారాన్ని రోజుకు మలుపు తిప్పుతున్నారు.. దీంతో 20వ వార్డులో రాజకీయ ప్రత్యర్థులకు చుక్కలు కనిపిస్తున్నాయి.. ప్రస్తుతం శ్రీనివాస్ నాయక్ ముందుగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి బంగపడ్డారు. కానీ అతనికి టికెట్ రాకపోవడంతో రెబల్ అధ్యర్థిగా 20వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా వారిలో ఉండాలని నిర్ణయించుకున్నారు.. దీంతో తన క్రేజ్ మరింత రెట్టింపుగా పెరిగిపోయింది.. ప్రజలు సైతం ప్రచారానికి కదం తొక్కుతున్నారు నేను 20 వార్డు మెంబర్ పోటీలో ఉన్న నేను మీ బోడ శీను నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని మనవి

# కార్పొరేషన్ మేయర్/మున్సిపల్ చైర్మన్ ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, రాణి కుముదిని**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 2, 2026:**





2వ సాధారణ మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా మేయర్ / చైర్మన్ ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల లతో మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మేయర్ / చైర్మన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని,మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపాలిటీ/ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నామినేషన్లు స్వీకరించడం జరిగిందని, అభ్యంతరాలు, ఉపసంహరణల అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం జరుగుతుందని, వెంటనే గుర్తుల కేటాయింపు చేసి బ్యాలెట్ పేపర్లను ముద్రణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13 వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మేయర్లు / చైర్మన్ల ఎంపిక ప్రక్రియ లో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఇందులో భాగంగా ఎంపిక చేయబడిన అధికారులకు ఆన్లైన్ ద్వారా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 4 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణ అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం మేయర్ / చైర్మన్ ఎంపిక ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు జశ్వంత్, రాజేంద్రప్రసాద్, మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ దేవరకొండ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి. 2. దేవరకొండ. నల్గొండ జిల్లా**



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని 1వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇలియాస్ తల్లి ఇశ్రాత్ జహా తో పాటు 30 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు.మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఇలియాస్ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం గర్వకారణమని తెలిపారు.భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పి ఐ సి ఎస్.చైర్మన్ వేణుధర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ పున్నబోయిన సైదులు, నాయకులు పాప నాయక్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఇస్మాయిల్,సద్దాం, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల అభ్యంతరాల పరిష్కారంలో నిబంధనలు పాటించాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 2, 2026:**





2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లపై అందిన దరఖాస్తులను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిష్కరించి అర్హులైన అభ్యర్థుల జాబితా తయారు చేయాలని, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 క్రింద పట్టణంలో చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి, వచ్చే వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో ప్రభుత్వం చేపట్టిన మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాటి, బొగంపల్లి రోడ్డు మంజూరు చేయాలని మంచిర్యాల కలెక్టర్ కు వినతి పత్రం అందజేత,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 2 :**



నేన్నెల, మండల లోని కోణంపేట గ్రామం ఆమ్లెట్ పాటి 120 జెనాభా, మన్నెగూడెం ఆమ్లెట్ బొగంపల్లి 140 జెనాభా కలిగిన గిరిజన వాడలు, కోణంపేట ప్రాథమిక పాఠశాలనుండీ పాటి ఒక కిలోమీటర్ 2చిన్న ఒర్రెలు, అదనంగా బొగంపల్లి ఒక కిలోమీటర్లు గిరిజన కోలామ్స్ ప్రజలు నివసిస్తారు. ఈ వాడలకు వెళ్ళాలి అంటే నాలుగు చిన్న చిన్న వాగులు దాటి ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం బొగంపల్లి నుండీ ప్రాణహిత కాలువ నిలగిరి తోట వరకు 1ఎఎ రోడ్డు మంజూరు అయ్యి బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయి. మరో రెండు బ్రిడ్జిలు నిర్మిస్తే ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని గ్రామస్థులు వేడుకుంటున్నారు. అయితే మరో కిలోమీటర్ రోడ్డు కు అనుమతులు లేవని అధికారులు తెలుపుతున్నారు మిగిలిన కిలోమీటర్ ప్రధాన రోడ్డు బొగంపల్లి కి, పాటి వాడకు సీసీ రోడ్డు,సీఎం గిరివికాస క్రింద ఏర్పాటు చేసిన బోర్లకు విద్యుత్ సౌకర్యం, గిరిజనులకు పోడు పట్టాలు కల్పించాలని కోరుతూ మంచిర్యాల, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి పలు సమస్యలపై తక్షణమే ఎంక్వయిరీ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కొలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్.పి.టి సి సభ్యులు కొడిపే శంకర్, మన్నెగూడెం సర్పంచ్ బానోత్ మధుకర్, మాజీ సర్పంచ్ బాపు, మాజీ ఉప సర్పంచ్ మధునయ్య,వార్డ్ సభ్యులు మారయ్య యువకులు సురేష్, భీమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి తీవ్ర అన్యాయం

**బిఆర్.ఎస్.మండల అధ్యక్షుడు.తాటికొండ సీతయ్య.**

**ఫిబ్రవరి 2 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ..... కేంద్ర బిజెపిప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన నిధులు కేటాయించడం లో పక్ష పాత వైఖరి చూపించింది రాష్ట్రానికి కావాల్సిన రావాల్సిన వ్యవసాయరశీగానికి రైల్వే విమానయానా రంగాలకు నిధులు కేటాయించ లేదు ఉపాధి కల్పనా రంగం లో కూడా సరియైన నిధులు కేటాయించడం లో బిజెపి.ప్రభుత్వం విఫలమైంది రాష్ట్ర ప్రజలు 8మంది కాంగ్రెస్ ఎంపీ లను 8మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి నిధులు తేవడం లో విఫల మయ్యారని అదే కెసిఆర్ నాయకత్వం లో ఎంపీ లను గెలిపిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర నిధులు రాబట్టడం లో వైఫల్యం చెందిందని అందుకే ప్రజలు వాస్తవ రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని కాంగ్రెస్ బిజెపి పార్టీలకు భవిష్యత్ లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు తిరిగి రాష్ట్రం లో కెసిఆర్ ప్రభుత్వం తెచ్చే విధంగా ప్రజలు సమాయాత్తం కావాలని పిలుపునిచ్చారు

ఈ సమావేశం లో.........

జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్ మండల నాయకులు తునికి సాయిలు గౌడ్ గోపగాని రమేష్ గౌడ్ చింతకుంట్ల భాస్కర్ గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు,,

**భీమారం ఎస్సై ఎ. రాజేందర్, జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 02:**



మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని భీమారం ఎస్సై ఏ. రాజేందర్ అన్నారు, సోమవారం రోజున మంచిర్యాల-చెన్నూర్ ప్రధాన రహదారిలోని భీమారం వద్ద గల ఆవుడం ఎక్స్ రోడ్ వద్ద పోలీస్ సిబ్బందితో కలసి డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన పత్రాల తనకి నిర్వహించారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ వాహనదారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని, వాహనాలకు సంబంధించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని, మైనర్లు వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలని అన్నారు, వారి వెంట పోలీస్ సిబ్బంది మేకల శ్రీకాంత్, అశోక్, లక్ష్మయ్య ఉన్నారు

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలపడమే ధ్యేయంగా

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు....



**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం:** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలో గెలిచింది మొదలు, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటి పరిష్కారమే లక్ష్యంగా వడివడిగా అడుగులు వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం లో గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల అభిమానాన్ని విశ్వాసాన్ని నిలుపుకున్నారు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఎమ్మెల్యే పాయం నియోజకవర్గంలోని అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేస్తూ, వివాదాలకు పోకుండా తన పని తాను చేసుకుంటూ పోతున్నారు. పినపాక నియోజకవర్గం అత్యంత వెనుకబడిన గిరిజన ఆదివాసి ప్రాంతం కావడంతో నియోజకవర్గంలోని ఆదివాసీలకు గిరిజనులకు దళితులకు ఎక్కువ మొత్తంలో ఇందిరమ్మ ఇండ్లను, కేటాయించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పట్టు పట్టి అధిక మొత్తంలో ఇందిర ఇండ్లు మంజూరు చేయించారు ఎమ్మెల్యే పాయం. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వాటి ద్వారా రైతులకు సాగు, త్రాగునీరు అవసరాలు తీరే విధంగా, ప్రాజెక్టులు పూర్తి అయ్యేందుకు చర్యలు చేపడుతున్నారు ఎమ్మెల్యే పాయం. అంతర్గత సిసి రోడ్లు తారు రోడ్లు కల్వర్టులు, సైడ్ డ్రైన్, హైలెవెల్ బ్రిడ్జిలను ఎప్పటికప్పుడు ప్రజా అవసరాలను గుర్తిస్తూ వాటిని పూర్తి చేస్తున్నారు ఎమ్మెల్యే పాయం. వైద్య పరంగా మణుగూరు ఏరియా ఆసుపత్రిని సకల సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల స్పెషాలిటీ డాక్టర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఒకప్పుడు వైద్యం కోసం దూర ప్రాంతాలకు పోయే నియోజకవర్గంలోని ప్రజలు ఎమ్మెల్యే చొరవతో స్థానికంగా మణుగూరు ఏరియా ఆసుపత్రిలోనే సకల సౌకర్యాలతో వైద్యం చేయించుకుంటూ ఆసుపత్రి వైద్యం ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు నియోజకవర్గ ప్రజలు. అశ్వాపురంలో సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు, మణుగూరులో సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు, ఆళ్లపల్లి గుండాల్లో రోడ్డు కనెక్టివిటీ తార్ రోడ్లను వేయించి అక్కడి సుదీర్ఘ కాలంగా ఉన్న ప్రజల రవాణా కష్టాలు తీరే విధంగా పనులు చేపడుతున్నారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ప్రభుత్వం అందిస్తున్న, ఉచిత సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు పెద్దపీట వేస్తూ డ్వాక్రా రుణాల మంజూరు, వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోతూ అర్హత ఉన్న పేదవారికి అందే విధంగా పాలన అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో నమ్మకం విశ్వాసం పెరిగే విధంగా కృషి చేస్తున్నారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. వివిధ వేదికల్లో క్యాంప్ ఆఫీసులో కార్యాలయాల్లో ప్రజల అందిస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజా అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా, పనిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి అభివృద్ధి కార్యక్రమాలను వడివడిగా ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా చొరవ చూపుతున్నారు ఎమ్మెల్యే పాయం. ప్రజలకు రోడ్డు కావాలన్నా, సైడ్ డ్రెయిన్ కావాలన్నా, వాటర్ ట్యాంక్ కావాలన్నా, నియోజకవర్గంలో ఏ సమస్య అయినా నన్ను నేరుగా ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, ప్రజలు కలిసి వారి సమస్యను తెలియజేస్తే వాటి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పలు వేదికలపై చెప్పడం ఎమ్మెల్యే పాయం పనితీరుకు నిదర్శనం అని పలువురు మేధావులు నియోజకవర్గం ప్రజలు అనుకుంటున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను త్వరితగతిన అందిస్తూ వారికి సంజీవినిలా ఆదుకుంటున్నారు ఎమ్మెల్యే పాయం. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల సహకారం ఎమ్మెల్యే పాయం కు ఉండడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను చేపడుతున్నారు ఎమ్మెల్యే పాయం.

గడచిన రెండున్నర ఏళ్లలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నడు మడమ తిప్పకుండా ప్రజాక్షేత్రంలో ఉంటూ , ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదివాసి గిరిజనుల కష్టాలను తీర్చాలని దృఢ సంకల్పంతో భవిష్యత్తు ప్రణాళికలతో వడివడిగా అడుగులు వేస్తున్నారు ఎమ్మెల్యే పాయం. నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన గిరిజన ఆదివాసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి వారి సొంత ఇంటి కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నారు ఎమ్మెల్యే పాయం. నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల అభివృద్ధి సంక్షేమాన్ని భద్రతకు ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చర్యలను రాజకీయ విశ్లేషకులు నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# ఎడ్యుకేషన్ లో దేశెట్టి చంద్రశేఖర్ కు డాక్టరేట్..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 2**



మహబూబాబాద్ జిల్లా
బయ్యారం మండలం మరియు గ్రామానికి చెందిన దేశెట్టి వెంకటేశ్వర్లు, ఉపేంద్ర దంపతుల కుమారుడు దేశెట్టి. చంద్రశేఖర్ కు ద్రవిడియన్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ప్రొఫెసర్ మరియు ఇంచార్జ్ (ఎస్ ఎల్ ఈ టి హైదరాబాద్ తెలంగాణ) డాక్టర్. కె. రవికాంత్ రావు గారి పర్యవేక్షణలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నాణ్యమైన ఉపాధ్యాయ విద్య కోసం బీఈడీ కళాశాలల విధులు అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని ద్రవిడియన్ విద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ విభాగం దేశెట్టి చంద్రశేఖరకు డాక్టరేట్ ప్రకటించింది డాక్టర్. దేశెట్టి చంద్రశేఖర్ మహబూబ్ లోని మార్గదర్శి విద్యా కళాశాలలో టీచింగ్ మెథడ్స్ ఫర్ బయోలాజికల్ సైన్స్ లెక్చరర్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశెట్టి చంద్రశేఖరను కళాశాల సెక్రటరీ ఎమ్మెల్సీ రవీందర్ రావు కరస్పాండెంట్ సంధ్యారాణి డాక్టర్. ఎల్. వెంకట్ రామ్ రెడ్డి, జగన్మోహన్రావు, మరియు ప్రిన్సిపాల్ డాక్టర్, యూ. అరుణ్ కుమార్,బాలాజీ, శ్రీరామ్ మరియు కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు, తదితరులు అభినందనలు తెలిపినారు.

# వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు అనుగుణంగా ల్యాబ్ టెక్నీషియన్లు పనిచేయాలి,,

## మంచిర్యాల జిల్లా వైద్యాధికారి ఎస్. అనిత,,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 02:** వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలను ల్యాబ్ టెక్నీషియన్లు పాటించాలని మంచిర్యాల జిల్లా వైద్యాధికారి ఎస్. అనిత అన్నారు, సోమవారం రోజున మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము నందు ప్రభుత్వం కొత్తగా నియమించిన 71 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ తరగతులను ప్రారంభించారు, మంచిర్యాల జిల్లా వైద్యాధికారి ఎస్. అనిత మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ టెక్నీషియన్లు సమయపాలన పాటించాలని, రోగుల నుండి సేకరించిన రక్త నమూనాలను తెలరోగులడయాగ్నస్టిక్స్ కు పంపించే సమయంలో రక్త నమూనాలను సరైన మోతాదులో తీసుకొని పంపించాలని, రోగుల నుండి వివరాలు సేకరించి రిజిస్టర్ లో, ఆన్లైన్ డాటా ఎంట్రీ నమోదు చేయాలని, మొబైల్ నెంబర్ తీసుకోవాలని, బార్కోడ్ ను నమోదు చేయాలని, బార్కోడింగ్ను సక్రమంగా నమోదు చేసి టీ హబ్ కు పంపినచో సాయంత్రం వరకు రోగికి, వైద్యునికి వాట్సప్ ద్వారా వివరాలు అందుతాయని, వైద్యుడు రాసిన పరీక్షలు మాత్రమే రాయాలని దీనివల్ల రోగికి ఎలాంటి అవసరం ఉన్నదో తెలుస్తుందని, బయో వేస్టేజ్, పదార్థాలను సక్రమంగా డిస్పోజ్ చేయాలని, రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్టులను అందుబాటులో ఉంచుకోవాలని, మలేరియా, డెంగ్యూ , గర్భవతి, పరీక్షలకు సంబంధించిన కిట్టులను ల్యాబ్ టెక్నీషియన్లు అందుబాటులో ఉంచుకోవాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరములను తెలుసుకోవాలని, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆస్పత్రి ప్రాణంగాంలోని తమ ల్యాబ్ రూమ్ లో అందుబాటులో ఉన్న పరీక్షల వివరములను గోడపైన అతికించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భవతులకు పరీక్షలు, సికిల్ సెల్, రక్త నమూనాలు, మలేరియా, డెంగ్యూ చికెన్, గునియా ఫైలేరియా, క్షయ నియంత్రణలో భాగంగా చేయవలసిన పరీక్షల గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, టీ హబ్ మేనేజర్ వెంకటేష్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, వెంకటేశ్వర్లు, నాందేవ్, శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేషన్ అల్లాడి శ్రీనివాస్, పద్మ మార్తా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ పి.నాగరాజు మరియు ఎస్సై టీ. యయాతి రాజు




**జనసముద్రంన్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.** అశ్వరావుపేట పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిఐ పి.నాగరాజు ఎస్ హెచ్ ఓ టి. యయాతి రాజు రెండో తారీకు సోమవారం పరిశీలించారు. చిన్నం శెట్టి వారి వీధి పాఠశాల సహా 15 ప్రాంతాల్లోని 35 కేంద్రాలను తనిఖీ చేశారు. ఓటర్లకు ఇబ్బంది లేకుండా ర్యాంపులు, లైటింగ్, త్రాగునీరు వంటి కనీస వసతులపై ఆరా తీశారు. ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల బిఫారాలు అందించిన డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అజారుద్దీన్ సమక్షం లో జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థుల బిఫారాలు అందించిన డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



జహీరాబాద్ నారాయణ్ ఖెడ్ మున్సిపాలిటీ లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి బిఫారాలు అందజేశారు. అభ్యర్థులు తమ బిఫారాలు సమర్పించేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో సోమవారం కాంగ్రెస్ అభ్యర్థులకు బిఫారాలు పంపిణీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అజారుద్దీన్ సమక్షం లో నిర్మలా జగ్గారెడ్డి నారాయణ్ ఖేడ్ , జహీరాబాద్ మున్సిపాలిటీ బిఫారాలు అందజేశారు. నారాయణ్ ఖేడ్ మున్సిపాలిటీ కి సంబంధించిన బిఫారాలను ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్ లకు డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అందజేశారు. జహీరాబాద్ బి ఫారాలను నియోజవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి లకు ఆమె అందించారు.

# వినతి పత్రాల స్వీకారణ




ఎర్రగడ్డ డివిజన్ పరిధి లోని హిమకిర్తి అపార్ట్మెంట్.. కళ్యాణ్ నగర్ వెంచర్-3 లో ఏర్పాటు చేసిన వినతి పత్రాల స్వీకారణ కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ఎమ్మెల్యే గారిని స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ..ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో వినతి పత్రాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు..ప్రజలు ప్రత్యేక్షంగా వివరించి లిఖిత పూర్వకంగా అందజేసిన ప్రతి వినతి పత్రాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తమ ప్రాధాన్యత ఎప్పుడూ ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు..ప్రజల సహకారంతో ఎర్రగడ్డ డివిజన్ మరియు కళ్యాణ్ నగర్ ప్రాంతాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు..స్థానిక ప్రజలు.. మహిళలు.. తదితరులు పాల్గొన్నారు..

# మల్లెమోని గూడను అన్ని విధాల అభివృద్ధి చేస్తా

## కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఆరిఫ్ అలీ



వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు మల్లెమోని గూడలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం కొనసాగింది.
అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థి ఆరిఫ్ పటేల్ మాట్లాడుతూ... కాలనీలో సైడ్ డ్రైనేజీలు , ఐమాక్స్ లైట్లు, ఇల్లు లేని నిరుపేదలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గత ఐదు సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని, గ్రామ పంచాయతీ ఉన్నప్పుడు అభివృద్ధి ఏ విధంగా కుంటుపడిందో మున్సిపల్ ఏర్పడిన తర్వాత కూడా అదే విధంగా బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తీవ్రస్థాయిలో ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాకు అభ్యర్థిగా అవకాశం కల్పించింది కనుక ఈసారి ఎన్నికలలో నాకు చేయూత అందించి నన్ను భారీ మెజారిటీతో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ మౌలానా, అజ్మీర్ ,ఇఫ్తా కార్ అలీ, ఆరిఫ్ , ఆసిఫ్, ఆఫీజ్ , మహబూబ్ అలీ,సిరాజ్, ఖలీల్, నవాజ్, రియాజ్, మై బెల్లి , సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విడుదలలు తేలేదెప్పుడో!

కొత్త ఏడాది చిత్రసీమకు అదిరే ఆరంభం దక్కింది. ఎప్పుడూ లేని విధంగా ఈ సంక్రాంతికి ఏకంగా ఐదు చిత్రాలు ప్రేక్షకుల్ని పలకరించడం.. వాటిలో ఒకటీ అరామినహా మిగిలినవన్నీ హిట్టు మాట వినిపించడం తెలుగు చిత్ర పరిశ్రమకు నూతనోత్తేజాన్ని అందించింది. ఇప్పుడీ జోరు వేసవి సినిమాలతోనూ ఇలాగే కొనసాగాలన్నది అందరి ఆకాంక్ష. కానీ, వేసవి విడుదలల విషయంలో నిర్మాతల నుంచి ఇప్పటికీ సరైన స్పష్టత కనిపించకపోతుండటం సినీప్రియుల్ని గందరగోళానికి గురిచేస్తోంది. అసలు ఈ వేసవి బరిలో నిలిచే చిత్రాలేవన్నది ఆసక్తిరేకెత్తిస్తోంది.







నిజానికి ఓ నెల క్రితం వరకు వేసవి సీజన్ విషయంలో పక్కా ప్రణాళికతోనే కనిపించింది తెలుగు చిత్రసీమ. అగ్రతారలు చిరంజీవి 'విశ్వంభర'తో.. వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47'తో, పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్'తో వేసవి బరిలో నిలవడం పక్కా అని భరోసా ఇవ్వడం.. రామ్‌చరణ్ 'పెద్ది', నాని 'ది ప్యారడైజ్', అడివి శేష్ 'డెకాయిట్', నిఖిల్ 'స్వయంభూ' లాంటి కీలక చిత్రాలన్నీ విడుదల తేదీలపై స్పష్టత ఇచ్చేయడం.. ఈ సమ్మర్ సినీ సందడి మామూలుగా ఉండదనిపించింది. కానీ, ఇప్పుడు వీటిలో చాలా చిత్రాలు వాయిదా పడనున్నట్లు ప్రచారం ఊపందుకోవడం మరోసారి టాలీవుడ్‌లో విడుదల తేదీల గందరగోళం మొదలైపోయింది.వీఎఫ్ఎక్స్ పనుల వల్ల ఆలస్యమవుతూ వచ్చిన 'విశ్వంభర' ఈ వేసవి బరి నుంచి పూర్తిగా తప్పుకుంది. దీన్ని జులైలో తెరపైకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చిరు ఇటీవలే స్పష్టత ఇచ్చేశారు. వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం..' చిత్రీకరణ ప్రారంభ దశలోనే ఉండటంతో ఈ సమ్మర్‌కి రావడం సాధ్యమేనా అనే సందేహాలు కనిపిస్తున్నాయి.

ప్రణాళిక ప్రకారం 'పెద్ది', 'ది ప్యారడైజ్' చిత్రాలు మార్చి నెలాఖరున ఒక్క రోజు వ్యవధిలో వరుసగా తెరపైకి రావాల్సి ఉంది. కానీ, ఈ రెండు సినిమాలు ఇంకా చిత్రీకరణ పూర్తి చేసుకోకపోవడం.. నిర్మాణానంతర పనులకి ఇంకా సమయం పట్టే అవకాశముండటం.. ఇవి మార్చికి రావడం కష్టమనే సంకేతాలు అందుతున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే ఇవి మళ్లీ వేసవి బరిలోనే నిలుస్తాయా? లేక ద్వితీయార్ధానికి వెళ్లిపోతాయా? అన్నది ఆసక్తికరంగా మారుతుంది.

పవన్ 'ఉస్తాద్ భగత్ సింగ్' మార్చి 27న రావొచ్చనే ప్రచారం వినిపిస్తున్నప్పటికీ.. ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ ఉస్తాద్ కూడా రాకుంటే మార్చి వెలవెలబోయినట్లే.

**యువహీరోల దారెటు!**

**ఫిబ్రవరిలో రావాల్సిన నిఖిల్ పాన్ ఇండియా సినిమా 'స్వయం భూ' వాయిదా పడింది. ఇది ఏప్రిల్ 10న తెరపైకి రావొచ్చని తెలిసింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.**

అడివి శేష్ ముందుగా వేసుకున్న ప్రణాళిక



ప్రకారం ఈ వేసవిలో 'డెకాయిట్', 'జీ2' సినిమాలతో ప్రేక్షకుల్ని పలకరించాల్సి ఉంది. కానీ, ప్రస్తుతం మార్చిలో రావాల్సిన 'డెకాయిట్' ఏప్రిల్‌కు వెళ్లనుందని సమాచారం. అదే జరిగితే మే 1న రావాల్సిన 'జీ2' కూడా వెనక్కి వెళ్లిపోయే అవకాశముంది. త్వరలోనే ఈ రెండు విడుదల తేదీలపైనా స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. కథానాయకుడు నాగచైతన్య పాన్ ఇండియా సినిమా 'వృషకర్మ' ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. కానీ, విడుదలపై స్పష్టత లేదు. సాయిదుర్గా తేజ్ 'సంబరాల ఏటి గట్టు' సినిమా ప్రస్తుతం క్లైమాక్స్ చిత్రీకరణలో ఉంది. ఇది ఈ వేసవిలోనే వస్తుందా? లేదా? అన్నది ఇంకా తేలలేదు.

**వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'గా ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ప్రకటించారు. కానీ, విడుదల తేదీని ఇంకా వెల్లడించలేదు. త్వరలోనే దీనిపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.**

అఖిల్ 'లెనిన్' చిత్రంతో మే 1న ప్రేక్షకుల్ని పలకరించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.







ఇదిప్పుడు ఆ తేదీ లక్ష్యంగానే చకచకా ముస్తాబవుతున్నట్లు తెలిసింది. గతేడాదిలా తెలుగు చిత్రసీమ ఈ వేసవిని కూడా వృథా చేసుకోకూడదంటే ఇప్పటికైనా ప్రణాళికతో వ్యవహరించాలి. ప్రస్తుతం వేసవి లక్ష్యంగా తమ చిత్రాల్ని ముస్తాబు చేస్తున్న నిర్మాతలంతా వీలైనంత త్వరగా విడుదల తేదీలపై స్పష్టత ఇవ్వాలి. దానివల్ల ఇప్పటికే సిద్ధమైన మిగిలిన చిన్న, మీడియం బడ్జెట్ చిత్రాలకీ ఎప్పుడు రావొచ్చనే విషయంలో ఓ స్పష్టత దొరుకుతుంది.



## కరణ్ నిర్మాణంలో హారర్ థ్రిల్లర్?

గతేడాది 'మెట్రో ఇన్ దినో' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించాడు బాలీవుడ్ కథానాయకుడు ఆదిత్య రాయ్ కపూర్. ఇప్పుడాయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ ఓ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌ను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందులో హీరోగా ఆదిత్య రాయ్‌ను ఎంపిక చేశారట. "కరణ్ తన బ్యానర్ ధర్మప్రొడక్షన్స్ కోసం ఒక హారర్ థ్రిల్లర్‌ను ప్లాన్ చేస్తున్నాడు. ఆదిత్య రాయ్ ఇప్పటికే.. స్క్రిప్ట్ చదివి ఈ ప్రాజెక్టుకు ఓకే చెప్పేశాడు. మేలో సెట్స్‌పైకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇందులో ఆదిత్య సరసన ఓ అగ్ర కథానాయిక కనిపించనుంది. ఇప్పటికే ఆమెతో చర్చలు ప్రారంభమయ్యాయి. త్వరలో పూర్తి వివరాల్ని వెల్లడించనున్నార"ని కరణ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన నిర్మాణంలో రూపొందిన 'చాంద్ మేరా దిల్' విడుదలకు సిద్ధంగా ఉంది.

## వెంటాడే 'హనీ'



"ప్రేక్షకులకు ఓ విభిన్నమైన అనుభూతిని పంచిచ్చే సినిమా 'హనీ'. కచ్చితంగా ఇది మౌత్ టాక్‌తో నిలబడే సినిమా అవుతుంది" అన్నారు హీరో నవీన్ చంద్ర. ఆయన.. దివ్య పిళ్లై జంటగా నటించిన ఈ చిత్రాన్ని కరుణ కుమార్ తెరకెక్కించారు. రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ఈనెల 6న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. "అందర్నీ వెంటాడే చిత్రమిది. ఆలోచన రేకెత్తించేలా ఉంటుంది. దీంట్లో ఓ చీకటి సమాజాన్ని చూపించాం" అన్నారు.

## అందమైన ప్రేమకథతో..

కథానాయకుడు సాయిదుర్గా తేజ్ ప్రస్తుతం 'సంబరాల ఏటి గట్టు' సినిమాతో సెట్స్‌పై తీరిక లేకుండా గడుపుతున్నారు. ప్రస్తుతం ఇది ముగింపు దశకు చేరుకుంది. ఈ చిత్రం పూర్తయిన వెంటనే కొద్ది నెలల గ్యాప్‌లోనే మరో కొత్త సినిమాని పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సినిమాతో హీరో ప్రభాస్ కజిన్



సిద్ధార్థ్ రాజ్‌కుమార్ దర్శకుడిగా పరిచయం కానున్నట్లు సమాచారం. ఇదొక అందమైన ప్రేమకథతో ముస్తాబు కానుందని.. దీంట్లో సాయితేజ్ లవర్‌బాయ్‌లా క్లాస్ లుక్‌లో కనిపించనున్నారని తెలిసింది. ఈ పాత్ర కోసం ఆయన పూర్తిగా బరువు తగ్గనున్నట్లు తెలుస్తోంది. దీన్ని రెండు ప్రముఖ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మించనున్నాయి.




## జాబిలి ప్రేమ మొదలైంది

విద్యార్థి జీవితం, ప్రేమ, కలలు.. లాంటి అంశాలతో యువతను ఆకట్టుకోవడానికి మరో సినిమా ముస్తాబవుతోంది. అదే 'హైకూ'. 'కోర్ట్' చిత్రంలో జాబిలిగా కనిపించి యువతను అలరించిన కథానాయిక శ్రీదేవి, ఏగన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. యువరాజ్ చిన్నసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ సినిమా పోస్టర్లకు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభమైనట్లు తెలుపుతూ.. ఇన్‌స్టా వేదికగా ఫొటోలను పంచుకుంది చిత్రబృందం. "ఈరోజు 'హైకూ' ప్రేమ ప్రారంభమైంది. అద్భుతమైన తారాగాణం, కథతో మీ ముందుకు రాబోతున్నామ"నే వ్యాఖ్యను జోడించింది. రొమాంటిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ఫెమినా జార్జ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతమందిస్తున్నారు.

## అక్క తోపు హీరోయిన్.. చెల్లెలు మాత్రం అట్టర్ ఫ్లాప్.. 8 ఏళ్లలో ఒక్క బ్లాక్ బస్టర్..

సినీరంగంలో సోదరీసోదరులు చాలా మంది తెరంగేట్రం చేశారు. అందులో ఒకరిద్దరు మాత్రమే సక్సెస్ అయ్యారు. అక్కా చెల్లెల్లు, అన్నా తమ్ముల్లు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. కానీ అందులో కొందరు మాత్రమే వరుస సినిమాలతో సత్తా చాటారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ సైతం ఆ జాబితాలోకి చెందినవారే. బాలీవుడ్ ఇండస్ట్రీలో అక్క తోపు హీరోయిన్. స్టార్ హీరోలతో కలిసి నటించింది. అక్క బాటలోనే చెల్లెలు సైతం ఇండస్ట్రీలోకి తెరంగేట్రం చేసింది. కానీ ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోయింది. ఆమెవరో కాదు.. హీరోయిన్ షమితా శెట్టి.. బాలీవుడ్ బ్యూటీ శిల్పా శెట్టి చెల్లెలు. 1979 ఫిబ్రవరి 2న కర్ణాటకలోని మంగుళూరులో జన్మించింది.

అక్క శిల్పా శెట్టి మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టగా.. షమిత.. ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా దగ్గర ఇంటర్న్‌షిప్ చేసింది. అక్కడే మనీష్ మల్హోత్రా ఆమెకు సినిమాల్లోకి వెళ్లాలని సలహా ఇచ్చాడు. ఆ సలహా ఆమె జీవితంలో ఒక మలుపు తిరిగింది. 2000లో, షమితా శెట్టి యష్ చోప్రా బ్లాక్ బస్టర్ చిత్రం "మొహబ్బతే"తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ వంటి దిగ్గజ నటులు నటించిన ఈ చిత్రం ఆ కాలంలో అతిపెద్ద హిట్లలో ఒకటి. షమిత అరంగేట్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఆమె స్టార్ హీరోయిన్ అవుతుందని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. మొహబ్బతే తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కానీ ఆ సినిమాలు హిట్ కాలేకపోయాయి. తెలుగులో పిలిస్తే పలుకుతా సినిమాతో మెప్పించింది. ఇక్కడ సైతం ఆమెకు నిరాశే ఎదురైంది. ఆ తర్వాత బుల్లితెరపై పలు రియాల్టీ షోలు చేసింది. 2009లో బిగ్ బాస్ 3లో పాల్గొంది. ఆ తర్వాత 2021లో బిగ్ బాస్ ఓటీటీలో అడుగుపెట్టింది. ఇప్పుడు షమిత సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం సందడి చేస్తుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంటుంది.




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

మంగళవారం ,ఫిబ్రవరి,03,2026

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఏపీ ఆర్ డీ సీ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల శ్రమదానం




**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏపీఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విజయపురి సౌత్ మరియు పరిసర ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణా ఘాట్, అంబేద్కర్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం మరియు సాగర మాత దేవాలయ ప్రాంతంలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానంతో శుభ్రం చేశారు. మొత్తం 82 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీఆర్డీసీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్కే. మొహమ్మద్ బాషా , ఎఫ్టీజీఎల్ లైబ్రేరియన్ గోపాల్ పాల్గొని వాలంటీర్లను ప్రోత్సహించారు. వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి పునాది అని, స్వచ్ఛతతోనే ఆరోగ్యవంతమైన గ్రామం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విజయపురి సౌత్ గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అంకితభావంతో చేసిన సేవలను హర్షిస్తూ ప్రశంసలు కురిపించారు. తమ గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు విద్యార్థులు చూపిన సేవా మనసు, క్రమశిక్షణ, నిబద్ధత అభినందనీయమని గ్రామ పెద్దలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సేవాభావం, స్వచ్ఛతపై అవగాహన మరింత పెరిగిందని, భవిష్యత్‌లో కూడా ప్రజల భాగస్వామ్యంతో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డా. నయీమ్ బాను వెల్లడించారు.

## అర్ధకాలిలో ప్రత్తిపాడు పారిశుధ్య కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు

**-ఏడు నెలలుగా జీతాలు లేవు.. అలమటిస్తున్న వైనం**
**-అడుగుతున్న పట్టని ఉద్యోగులు'**
**-నేడు విధులు నిలుపుదల**

**పెంటపాడు (జన సముద్రం న్యూస్ ప్రతినిధి)**

పెంటపాడు మండలంలోని ప్రత్తిపాడు పారిశుధ్య కార్మికులు ట్యాంక్ వాచర్ కంప్యూటర్ ఆపరేటర్ అర్ధ ఆకలితో అలమర అలమటిస్తున్నారు. సుమారుగా 15 కాంట్రాక్ట్ సిబ్బందికి గ్రామంలో ప్రజలు ఆరోగ్యం వంతంగా ఉండేందుకు నిత్యం చెత్త చెదారని సేకరించి.. వారు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా ఉండే విధంగా మురుగునీరుపారుదలకు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులకు ఏడు నెలల పాటు వేతనాలు ఇవ్వకపోవడం వారిలో ఆగ్రహాన్ని తీసుకువచ్చింది. ఏడు నెలలపాటు పనిచేస్తు తమకు వేతనాలు ఇవ్వాలంటూ మొరపెట్టుకుంటున్న తమ వాణి వినేవారు లేకపోవడంతో చివరకు ఆందోళన బాట పట్టారు. ఆదివారం,సోమవారం విధులకు డుమ్మా కొట్టి ఆందోళన చేపట్టారు. అధికారులు తమకు వేతనాలు ఇచ్చేవరకు విధులకు హాజరు కామని ఘంటాపథం గా చెబుతున్నారు. ఇదే విధంగా కార్మికులు తమ నిరసనను కొనసాగించి విధులకు హాజరుకాని పక్షంలో పంచాయతీ మురుగన పడే అవకాశం నెలకొంది. మేజర్ పంచాయతీ కావడంతో చెత్తాచెదారం అధికంగా ఉంటుంది. రోజు ఏడుగురు పారిశుధ్య కార్మికులు గ్రామమంతా

కలియతిరిగి చెత్తాచెదారాలను సేకరించి దూర ప్రాంతంలో వేయడం... మురుగునీరు కాలువలను శుభ్రం చేయడం వంటివి నిత్యం చేస్తున్నారు. వారు పనులకు స్వస్తి పలికితే గ్రామ పరిస్థితి ఏంటి అని ప్రతిపక్ష పార్టీ వారు ప్రశ్నిస్తున్నారు.. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించకపోతే తాము ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు.

## “పాత్రికేయుల సమస్యలనుముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తా! వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ హామీ!

**తాడేపల్లిగూడెం( జనసముద్రం న్యూస్ ప్రతినిధి)**

పాత్రికేయుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్ళి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) హామీ ఇచ్చారు. ఎ.పి.ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ప్రచురించిన “మీడియా డైరీ - 2026“ ను సోమవారం ఆయన తాడేపల్లిగూడెంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు.




ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) మాట్లాడుతూ చిరకాలంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు సమస్య అపరిష్కృతంగా మిగిలిపోవడం బాధాకరమని అన్నారు. సమస్య పరిష్కారం కోసం తనవంతు సహకారం అందచేస్తానని , త్వరలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి పాత్రికేయుల ఇళ్ల స్థలాల సమస్యను విన్నవిస్తానని వలవల హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ తరపున రాష్ట్రంలో తొలిసారిగా మీడియా డైరీ ప్రచురించడం అభినందనీయమని, రాజకీయ నేతలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవసరమైన మీడియా సమాచారం అంతా డైరీలో పొందుపరచడం హర్షణీయమని వలవల మల్లికార్జునరావు అన్నారు. ఎ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు సతీష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘాలు పోరాడుతున్నాయని , తమకు అన్నివర్గాల ప్రజలు అండదండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆకాశపు స్వామి, ఐజేయూ జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్, సీనియర్ పాత్రికేయులు పెద్దోజు మురళి, గారపాటి ప్రసాద్, కొడాలి రమేష్ బాబు, కాసాని వెంకటరత్నం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పట్నాల రాంపండు, నాయకులు పాతూరి రాంప్రసాద్, కీలపర్తి వెంకట్రావు, పరిమి రవికుమార్, గురుజు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.
ఇటీవల ఎ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన యడ్లపల్లి మురళీకృష్ణ ను, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పాలడుగు సతీష్ ను ఈసందర్భంగా వలవల మల్లికార్జునరావు సన్మానించారు.

## రెవెన్యూ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలి-తాహసిల్దార్ దామోదర్ రెడ్డి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 2:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ క్లినిక్ ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఒంటిమిట్టతాహసిల్దార్ దామోదర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి సోమవారం కడప గ్రీవెన్స్ సెల్ కు ప్రజలు వెళ్లకుండా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోని రెవిన్యూ క్లినిక్ లో తమ సమస్యలను వినతిపత్రాలు ద్వారా అందించవచ్చు అన్నారు. ప్రజలు పాస్ పుస్తకాలు 1బి అడంగల్ ఆన్లైన్ వంటి తదితర సమస్యలను నివేదించుకోవచ్చున్నారు సోమవారం నిర్వహించిన రెవిన్యూక్లినిక్ ద్వారా ప్రజలు



8 వినతి పత్రాలు వచ్చాయన్నారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ అంజనా గౌరి, ఆర్ ఐభాస్కర్ రెడ్డి వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

## వేష భాషలు వేషభాషలు వేరైన మనమంతా భారతీయులం

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఫిబ్రవరి2,**

మన భాషలు మన ప్రాంతాలు వేరైన మనమంతా భారతీయులం అని ఎమ్ ఎస్ ఎం ఈ చైర్మన్ శివశంకర్ అన్నారు,,,భారత దేశ పౌరులుగా మనం ఎంతో గర్వంగా జీవిస్తున్నాము అని చెప్పారు,,యువ భారత్ ఆధ్వర్యంలో యూత్ హాస్టల్స్ లో జరిగిన అంతరాష్ట్ర యువ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,,ఛత్తీస్గఢ్ చెందిన 8మంది యువతులు సహా 37మంది పాల్గొన్న ఈ సమ్మేళనాన్ని ఉద్దేశించి మాట్లాడారు,,మినీ ఇండియా గా పిలువబడే విశాఖపట్నం లో ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషం అని చెప్పారు,,విశాఖ నగరం ఉమ్మడి సంస్కృతి సంప్రదాయాలతో అలరారుతూ ఉంటుందని చెప్పారు,,ప్రత్యేక అతిథిగా హాజరైన ఏపీ ప్రతిభావంతులు శాఖ సహాయ సంచాలకులు కవితా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరైన యువత తేనెలొలికే తెలుగు పదాలను నేర్చుకోవాలని




చెప్పారు,,ఉమ్మడి విశాఖ జిల్లా యువ అధికారి జీ మహేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు,,యువ సమ్మేళనం గురించి వివరించారు,,,సీనియర్ జర్నలిస్ట్ నాగాబోయినా నాగేశ్వరరావు యువ సమ్మేళనం కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు,,పురాతన వస్తువుల సేకరణ కర్త,ఉపాధ్యాయుడు, కోరుపోలు గంగాధర రావు,రాజీవ్ గాంధీ జాతీయ అవార్డ్ గ్రహీత రూపకుల రవి కుమార్,యువ భారత్ పూర్వ ఉద్యోగి అల్లం రవికుమారు,సమాజహితం పత్రిక సంపాదకులు కే నరసింహం తదితరులు ప్రసంగించారు,,అనంతరం రస చంద్రికా గోడ పత్రికను ఆవిష్కరించారు,,యువ భారత్ ప్రతినిధులు ప్రసన్న గోపాల్,జేమ్స్, జ్ఞన దీప్,రాజు తదితరులు తమ యొక సహాయ సహకారాలు అందించారు,,కోరుపోలు గంగాధర రావు ఏర్పాటు చేసినా పురాతన వస్తూ ప్రదర్శన యువతను ఎంతగానో ఆకట్టుకుంది,,రసచంద్రిక కళాకారులు ప్రదర్శించిన కోలాటం,కూచిపూడి,భారత నాట్యం, కళారూపాల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి,, కళాకారులు ను పలువురు అభినదించారు,,

## సెంట్ జోసెఫ్ కళాశాలలో జీవశాస్త్రాలలో జాతీయ వర్క్‌షాప్ బ్రోచర్ ఆవిష్కరణ

**జనసముద్రం న్యూస్,జ్ఞానపురం,విశాఖపట్నం,ఫిబ్రవరి2**

విశాఖపట్నంలోని సెంట్ జోసెఫ్ మహిళా కళాశాల (ఆటోనమస్) వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో “జీవశాస్త్రాలలో ఏఐ ఆధారిత కంప్యూటేషనల్ బయాలజీ విధానాలు” అనే అంశంపై ఒకరోజు జాతీయ వర్క్‌షాప్‌ను 6 ఫిబ్రవరి 2026న నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ హేమ కలిసి అధికారికంగా వర్క్‌షాప్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె. మాణిక్య కుమారి ఈ వర్క్‌షాప్‌కు కన్వీనర్‌గా ఉన్నారు. ఈ జాతీయ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు మరియు అధ్యాపకులకు వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధస్సు (ఏఐ) మరియు కంప్యూటేషనల్ బయాలజీ రంగాలపై అవగాహన కల్పించడం, ముఖ్యంగా జీవశాస్త్రాలు, బయోమెడికల్ పరిశోధనలు మరియు డేటా ఆధారిత జీవశాస్త్ర విశ్లేషణల్లో వాటి వినియోగాన్ని వివరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దానితో పాటు పాల్గొనేవారికి విలువైన అకడమిక్ అనుభవం




లభించడంతో పాటు, అంతరశాఖీయ అభ్యాసాన్ని ప్రోత్సహించి, జీవశాస్త్ర పరిశోధనలో ఏఐ ఆధారిత వినూత్న ఆవిష్కరణలను అన్వేషించేందుకు ప్రేరణ కలిగిస్తుందని వర్క్‌షాప్ నిర్వాహకులు, కన్వీనర్ డా. కె. మాణిక్య కుమారి తెలిపారు. దేశవ్యాప్తంగా ఎక్కువ మంది పాల్గొనడానికి అవకాశం కల్పించేందుకు ఈ వర్క్‌షాప్‌ను హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నారు. ఆసక్తిగలవారు రిజిస్ట్రేషన్ కోసం 9493459214, 8096841502, 8332076229 నంబర్లను సంప్రదించవచ్చు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ సిస్టర్ మేరీ, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డా. భాస్కర సుధ , సహ-కన్వీనర్లు డా. సిస్టర్ హేమ, డా. ఎం. పద్మ సుందరి, డా. ఎన్. నాగరాజు, పీఆర్‌ఓ డా. పి. కె. జయలక్ష్మి పాల్గొన్నారు. అలాగే అధ్యాపకులు డా. హరిణి, డా. వీరబ్రహ్మం, డా. మేరీ అనుపమ, డా. మౌసమీ శంకర్ హాజరై ఈ కార్యక్రమాన్ని అభినందించారు

## బండ్ల గణేష్ సంకల్ప పాదయాత్రకు ఒంటిమిట్ట టిడిపి నాయకుల మద్దతు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 2:**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి సన్నిధికి సంకల్పయాత్రగా సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ చేపట్టనున్న పాదయాత్రకు ఒంటిమిట్ట నాయకులు సంఘీభావం తెలిపారు. కాజీపేట అయ్యప్పస్వామి ఆలయం వద్ద బండ్ల గణేష్‌ను ఒంటిమిట్టకు చెందిన కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, బొడ్డే వెంకటరమణ నాయుడు సోమవారం కలిసి తమ మద్దతు తెలియజేశారు.
ఈ సందర్భంగా బండ్ల గణేష్ తన సంకల్పాన్ని వివరించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గడప వద్ద నిలబడి చేసిన మొక్కుబడి ప్రకారం “నా గడప నుంచి నీ కొండ దాకా పాదయాత్ర”గా ఈ యాత్ర సాగుతుందని తెలిపారు. ఆ సమయంలో తన మనసులో ఉన్న ఆవేదన, ప్రార్థనల ఫలితంగా పరిస్థితులు మారి, నారా చంద్రబాబునాయుడు మళ్లీ ప్రజల ఆశీర్వాదాలతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం, ఆయనపై నమోదైన కేసులు



కోర్టుల్లో కొట్టివేయబడటం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.
“నా మనసు కుదుటపడింది. మా కుటుంబం మొక్కు గుర్తు చేసుకుంది. గడప నన్ను మొక్కుబడి తీర్చుకోమని అడుగుతోంది. శేషాచలం కొండ పిలుస్తోంది” అంటూ భక్తి భావాన్ని వ్యక్తం చేశారు.
ఈ నెల 19వ తేదీన ఉదయం 9 గంటలకు షాద్నగర్‌లోని తన ఇంటి గడప ముందు కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభించి, శ్రీవారి అనుగ్రహంతో తిరుమల కొండ చేరుకుని ఏడుకొండలవాడి దర్శనం చేసుకోవడం తన సంకల్పమని వెల్లడించారు. అమ్మా నాన్నల ఆశీర్వాదాలతో ఈ యాత్రను ప్రారంభిస్తున్నానని చెప్పారు.
ఇది రాజకీయ యాత్ర కాదని, పూర్తిగా భక్తి, విశ్వాసంతో చేస్తున్న మొక్కుబడి తీర్చుకునే యాత్ర మాత్రమేనని బండ్ల గణేష్ స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, బొడ్డే వెంకటరమణ నాయుడు మాట్లాడుతూ, బండ్ల గణేష్ చేపట్టిన ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. అలాగే ఈ యాత్రలో భాగంగా బండ్ల గణేష్ ఒంటిమిట్టకు ఫిబ్రవరి 4 లేదా 5 తేదీలలో చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో యాత్ర సాఫల్యం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జోగి రమేష్ ఇంటి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా సర్నాల తిరుపతిరావు.

**మైలవరం ఫిబ్రవరి 2: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న వైఎస్ ఆర్ సి పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు సెంట్రల్ నియోజకవర్గాల పార్లమెంట్ పరిశీలికుడు తిరుపతిరావు ఖండిస్తూ.కుటమి ప్రభుత్వం శాశ్వతంగా అధికారంలో ఉంటాం అనే ఒక భ్రమలో రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగిస్తూ నిన్న మాజీ మంత్రివర్యులు అంబటి రాంబాబు పై దాడి మరియు ఇంటిని తగలబెట్టడం ఈరోజు బీసీ నేత మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ ఇంటి పై దాడి చేసి తగలబెట్టడం చాలా దారుణమైన విషయం ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. శ్రీవారి లడ్డు పై తప్పుడు ప్రచారం చేసి ఇప్పటికే సిబిఐ సిట్ విచారణ ద్వారా చంపచెళ్ళు అనే తీర్పు వచ్చేసరికి మతిభ్రమించి రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని శ్రేణుల్ని భయభ్రాంతులను చేసి
ప్రజలకు చేస్తున్న మోసాన్ని కప్పిపుచ్చుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టుగా ఉంది.మీరు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసి చేతగాని పాలనతో దాడుల పాలనల కొనసాగిస్తే
ప్రజలు ఎవ్వరు ఊరుకునే పరిస్థితి ఉండదని




కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలి
ఇప్పటికే తప్పుడు కేసులతో నాయకుల్ని భయభ్రాంతులు చేయాలనుకుని ఇప్పుడు ఏకంగా దాడులు చేసి భయపెట్టాలని చూస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఎవరు భయపడ కుండా ప్రజల పక్షాన పోరాడుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.
రానున్నది వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని గుర్తు ఎరగాలని తెలియజేస్తున్నాము మీ పాలనలో ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాలైనా అభివృద్ధి అయినా ఈ 18 నెలల కాలంలో ఒకటైన ప్రజలు గుర్తుంచుకున్నారా అని
ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాము ప్రజలు అధికారం మీకు ఇచ్చింది ప్రజల మనసులు గెలుచుకుంటారని ఇలా ఆటవిక పాలన చేస్తారని కాదని




తెలియజేస్తున్నారు.

# ఆంగ్ల భాష ప్రతిభ పోటీల్లో రాష్ట్ర స్థాయి విజేత విహిత కు ఘన సన్మానం.



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 2:**
శనివారం విజయవాడ లో జరిగిన రాష్ట్ర స్థాయి స్పెల్ బి ఆంగ్ల భాష ప్రతిభా పోటీల్లో ఉన్నత ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచిన ఒంటిమిట్ట హై స్కూల్ ప్లస్ కు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థిని చిన్నరెడ్డి విహిత కు సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఒంటిమిట్ట కీర్తి పతాకాన్ని రాష్ట్ర స్థాయిలో రెపరెపలాడించిన ఘనత విహిత కు దక్కుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు రౌఫ్ బాష, చంద్రశేఖర్, ప్రత్యూష, వెంకటనాయుడు మాట్లాడుతూ ఆంగ్ల భాషలో ప్రావీణ్యం వున్న విహిత భవిష్యత్తు లో ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 2 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి సోమవారం విజయవాడ వాస్తవ్యులు పసుపులేటి రవికిరణ్ రూ.1,00,116/-ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం
ఏఈఓ నటరాజురావు విరాళం బ్రాండు ను అందజేసి అభినందించారు. దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# రాష్ట్రాన్ని వైసీపీ వైరస్ పట్టిపీడిస్తోంది
## పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు ధ్వజమెత్తారు



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02**
వైసీపీ నేతలపై పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన మాట్లాడుతూ... ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడి సృష్టించాలని వైసీపీ నేతలు చూస్తున్నారు.
వైసిపి నేతలు చేసే కుట్రలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమన్వయం పాటించాలి . కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తున్నారు. అంబటి, జోగిలాంటి వారికి కులాలు వర్తించవు. వైసీపీ బూతు రాజకీయం చేస్తోంది. రాష్ట్రాన్ని వైసీపీ వైరస్ పట్టిపీడిస్తోంది. నకిలీ మద్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చినా మాట తీరులో మార్పులేదు. అసభ్య పదజాలంతో రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారా ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రావట్లేదని పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు మండిపడ్డారు

# వృద్ధతల్లిదండ్రులనుఇంటినుండి బయటకు పంపిన ఘటన
## పోలీసుల కౌన్సిలింగ్‌తో పరిష్కారం



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2**
రాయచోటి పట్టణంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తూ ఇంటి నుంచి బయటకు పంపిన ఘటనపై మీడియా కథనం వెలువడడంతో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ స్పందించారు.
ఈ ఘటనకు సంబంధించి సదరు తల్లిదండ్రులను వారి పిల్లలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, కుటుంబ విలువలు, వృద్ధుల హక్కులు మరియు చట్టపరమైన బాధ్యతలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. వృద్ధులను నిర్లక్ష్యం చేయడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల ప్రధాన బాధ్యత అని ఇన్స్పెక్టర్ స్పష్టంగా తెలిపారు.
కౌన్సిలింగ్ అనంతరం, సదరు పిల్లలు తమ తల్లిదండ్రులను ఇంటిలోనే ఉంచుకొని సక్రమంగా చూసుకుంటామని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతగా వ్యవహరిస్తామని సీఐ సమక్షంలో హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, వృద్ధులపై అన్యాయం జరిగితే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, ప్రజలు కుటుంబ విలువలను కాపాడుకోవాలని సూచించారు. ఈ ఘటన పోలీసుల జోక్యంతో శాంతియుతంగా పరిష్కారమైంది.

# రాయచోటి ని ఆదర్శ నియోజకవర్గంగా అన్ని విధాల అభివృద్ధి చేస్తాం.
## మంత్రి మండిపల్లి





**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2**
పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు

# సుగవాసి ప్రసాద్ బాబు ని కలిసిన కువైట్ తెలుగు వారి సేవకుడు జిలకర మురళి



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2**
సోమవారం రోజు రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో రాజంపేట వాస్తవ్యులు, కువైట్‌లో తెలుగు వారికి విశేష సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న జిలకర మురళి , రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు టీటీడీ బోర్డు మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈసందర్భంగా జిలకర మురళి ప్రసాద్ బాబు కి శాలువా కప్పి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. కువైట్‌లో తెలుగు వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం కోసం చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా చర్చించారు. సుగవాసి ప్రసాద్ బాబు మురళి చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని మంచి పనులు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైసీపీ ట్రాప్‌లో టీడీపీ నేతలు పడొద్దు
## రాజంపేట పార్లమెంటరీ టిడిపి కార్యక నిర్వాహ కార్యదర్శి వెంకటరమణ



**రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 02**
ఏపీలో ప్రస్తుత జరుగుతున్న పరిణామాలతో వైసిపి ట్రాప్ లోపడవద్దని రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి వెంకటరమణ టిడిపి శ్రేణులకు సూచించారు సోమవారం మంత్రులు, సీనియర్ నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి శ్రేణులకు సూచన లిస్టు అధికారం కోల్పోయామనే అసహనం వైసీపీ నేతల్లో కనిపిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించేందుకే వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.
కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, సీనియర్ నేతలు బాధ్యత వహించాలని సూచించారు. వైసీపీ ట్రాప్‌లో టీడీపీ నేతలు పడకుండా జాగ్రత్త పడాలన్నారు. ఏపీ అభివృద్ధి వైసీపీకి నచ్చట్లేదని సీఎం చంద్రబాబు సూచించారని వ్యాఖ్యానించారు. దీనిని తూచాతప్పకుండా ప్రతి టిడిపి నాయకులు కార్యకర్తలు మంత్రులు ఎమ్మెల్యేలు పాటించాలని వెంకటరమణ సూచించారు.

# .క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం
## పోలవరం శాసనసభ్యులు చిర్రి.బాలరాజు



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 02,**
బుట్టాయగూడెం మండలం, పోలవరం నియోజకవర్గం , ఏలూరుజిల్లా, ముద్దప్పగూడెం గ్రామానికి చెందిన బీమరాజు పాప క్యాన్సర్ వ్యాధితోబాధపడుతూ పోలవరం శాసనసభ్యులు చిర్రి.బాలరాజు ఆశ్రయించగా, మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే తన చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చిన్నారికి రూ.20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు,
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ తన వంతు సహాయం అందిస్తానని, ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ పాల్గొన్నారు.

# బత్తల జయరాం కుటుంబానికి రూ.40 వేల ఆర్థిక సహాయం అందించిన
## డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2**
రాయచోటి స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయం నందు లక్కిరెడ్డిపల్లె మండలం, అనంతపురం గ్రామం,గశీగమ్మ జాతర లో గల బత్తల జయరాంకుమారుడుసుబ్రహ్మణ్యం ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి లక్కిరెడ్డిపల్లె మండల టిడిపి అధ్యక్షుడు మదన్మోహన్, టీడీపీ నాయకుడు శంకర్ ఆధ్వర్యంలో 40,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన...



టిడిపి నియోజకవర్గ నాయకుడు డాక్టర్. మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

# ముగిసిన ఉపవాస ప్రార్థనలు.

**కొయ్యలగూడెంలో నిర్వహించిన ఉపవాస ప్రార్థనల ముగింపు సభలో మాట్లాడుతున్న పాస్టర్ పాక పొలన్న.**



**కొయ్యలగూడెంమండలం,పోలవరంనియోజకవర్గం,ఏలూరు జిల్లా, జనసముద్రం న్యూస్:(02 ఫిబ్రవరి),**
కొయ్యలగూడెం గ్రామంలో పవిత్ర ఉపవాస ప్రార్థనలు కూడికలలో పాల్గొన్న విశ్వాసులు క్రీస్తు కృపకు పాత్రులు అవుతారని
సర్వజనులకు క్రీస్తు బోధనలను సువార్త పరచాలని పాస్టర్ పాక పొలన్న పేర్కొన్నారు.
కొయ్యలగూడెంలో మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కృపా సన్నిధిలో నెల రోజులపాటు నిర్వహించిన ఉపవాస కూడికల ప్రార్ధన ముగింపు పొలన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ముగింపు సభకు కొయ్యలగూడెం, పాస్టర్స్ గోపాలపురం మండల పాస్టర్అసోసియేషన్
వర్తమానికులు రెవ॥ పాస్టర్. బాబురావు మరియు రెవ॥ జాన్ విక్టర్ బాబు దైవ సందేశాన్ని అందించారు. ఈ వేడుకకు క్రైస్తవ విశ్వాస సమాజం పెద్ద సంఖ్యలో హాజరైంది. క్రీస్తు ఆలాపనలతో భారీగా శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి
## డాక్టర్ షేక్ మహబూబ్ వలి



**మార్కాపురం, ఫిబ్రవరి 2 (జన సముద్రం న్యూస్):**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మార్కాపురం జిల్లా మార్కాపురం మండలం పెద్ద నాగులవరం గ్రామాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూడ 2006లో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకం పేదల వలసలను అడ్డుకోవడమే లక్ష్యమన్నారు.
మహాత్మా గాంధీ పేరును తొలగించడం అనవసరమని, కేంద్రరాష్ట్ర నిధుల వాటాను మార్చడం వల్ల పేదలకు నష్టం జరుగుతుందని విమర్శించారు. గాంధీజీ యావత్ భారతదేశానికి జాతిపిత అని గుర్తుచేశారు.
ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2**
లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాపిరెడ్డి సిద్ధారెడ్డి తండ్రి రామచంద్రా రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం రాయచోటి పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీలో ఉన్న సిద్ధారెడ్డి నివాసానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామచంద్రా రెడ్డి మృతిపై ఆయన ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, శంకర్ రెడ్డి, సుబ్రమణ్యం, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ గౌరమ్మ పేరంటాలమ్మ ఉత్సవాలు



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 02,**
ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం మండలం గవరవరం శివారులో గవరమ్మ పేరంటాల అమ్మకు పూజలు చేస్తున్న రైతాంగం, గవరవరం గ్రామ రైతుల ఇలవేల్పు అయిన శ్రీ గవరమ్మ పేరంటాలమ్మ ఉత్సవాలు ముగిసాయి. రైతాంగానికి కొంగుబంగారంగా అమ్మవారి
పూజలందుకుంటున్నారని తరాలుగా అమ్మవారిని రైతాంగం కొలవడం ఆచారం అని రైతు పెద్దలు పేర్కొన్నారు. రైతు మహిళలు
ఈ సందర్భంగా పారాయణ కార్యక్రమాలు అనంతరం అన్న సమారాధన కార్యక్రమాలు చేశారు. కాగా బయ్యనగూడెం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద, కన్నాపురంలోని పులిరామన్నగూడెం రోడ్డులో ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయాల వద్ద మాఘ మాసం మంగళవారం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం నుంచి అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి ప్రాంతంలో స్టార్టర్లు,మోటార్ వైర్ల చోరీ చేస్తున్న దొంగలు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2**
అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతుల ఏర్పాటు చేసుకున్నటువంటి టాటర్లు మోటార్ల వైర్లు చోరీలు ఎక్కువయ్యాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు నిన్న రాత్రి హిందూ స్మశాన వాటికలో ఉన్న మంచినీళ్ళ బోరు ద్వారా, కొత్తకోటలు, లాలా స్ట్రీట్, కృష్ణమూర్తి కాలనీ, దాదాపు 300 ఇళ్లకు పైగా నేటినందిస్తున్న బోరు బావి స్టార్టర్ను దొంగలు ఎత్తుకెళ్లారు ప్రస్తుతం ఈ మూడు ప్రాంతాలకు మంచినీళ్లు అందడం లేదని మోటారు బాధ్యతలు చూసుకుంటున్న కొలిమేని మణికంఠ యాదవ్ తెలియజేస్తున్నారు అధికారులు ఈ దొంగలను గుర్తించి తక్షణమే పరిష్కారం చూపాలని ప్రజలు భావిస్తున్నారు

జనసముద్రం విలేఖరులు కావలెను
http://www.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
సంప్రదించండి..
9494184136



# స్త్రీలంటే జగన్ రెడ్డికి గౌరవం లేదు.! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జన సముద్రం న్యూస్**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02**

స్త్రీలు అంటే జగన్మోహన్ రెడ్డికి గౌరవంలేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో కానుక మాత తిరునాళ్ల మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, చర్చి నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.., బూతుల పార్టీ వైసీపీ అని ధ్వజమెత్తారు. తోబుట్టువైన షర్మిల పుట్టుకునే ప్రశ్నించిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లపై, ఇంట్లో మహిళలపై వైసీపీ నాయకులు, సోషల్ మీడియా వ్యక్తిత్వహననానికి పాల్పడి ఎన్నో నీచ రాజకీయాలకు ఒడిగట్టారని దుయ్యబట్టారు. సభ్యసమాజం తలదించుకునేలా వైసిపి నాయకులు మీడియా ముందు బూతులతో రెచ్చిపోవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. బజారు మనిషి వలె ముఖ్యమంత్రి చంద్రబాబుపై వ్యక్తిగత దూషణలకు పాల్పడిన రాంబాబును అరెస్ట్ చేస్తే.., జగన్ రెడ్డి కులాన్ని రెచ్చగొట్టే నీచ రాజకీయాలకు తెరతీస్తున్నారని మండిపడ్డారు. దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు వైసిపికి వెన్నతో పెట్టిన విద్యాని ఆయన విమర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడుకు ఎటువంటి సంబంధం లేదని ఈడి ఇచ్చిన క్లీన్ చీట్.., వైసీపీ దౌర్జన రాజకీయాలకు చెంపపెట్టువంటి దని తెలిపారు. జగన్ రెడ్డి 100 పాదయాత్రలు చేసినా..., జీవితంలో ముఖ్యమంత్రి కాలేరని జోష్యం చెప్పారు. చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి.., యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశ అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి వలె భావించి, ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని చూసే ఏ ఒక్క అరాచక శక్తిని ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం శిక్షలు అనుభవిస్తారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని ఉజ్వల యోజన పథకం కింద జీలుగుమిల్లి మండలంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 02,**



కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా పేద కుటుంబాలకు శుభ్రమైన ఇంధనం అందించాలనే లక్ష్యంతో ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండల కేంద్రంలోని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వద్ద సోమవారం ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పథకం కింద జీలుగుమిల్లి మండల వ్యాప్తంగా మొత్తం 120 ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు కాగా, వాటిలో భాగంగా పంచాయతీ పరిధిలోని 38 మంది అర్హులైన మహిళా లబ్ధిదారులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు స్వయంగా గ్యాస్ కనెక్షన్లను అందజేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలు ఇప్పటికీ కట్టెల పొయ్యిలపై వంట చేసుకోవడం వల్ల పొగ కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నాయని తెలిపారు, ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికే కేంద్ర ప్రభుత్వం ప్రధాని ఉజ్వల యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు, ఈ పథకం ద్వారా మహిళలకు పొగ రహిత వంటగదులు లభించి, వారి ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా, కుటుంబ ఆర్థిక భారాన్ని కూడా తగ్గించగలదని చెప్పారు. గ్యాస్ కనెక్షన్ ఉండడం వల్ల సమయం ఆదా అవుతుందని, ఆ సమయాన్ని మహిళలు కుటుంబ అభివృద్ధికి, స్వయం ఉపాధికి వినియోగించుకోవచ్చని ఎమ్మెల్యే వివరించారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా తమవంతు బాధ్యతగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు, ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడైనా అవకతవకలు జరిగితే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం చివరి లబ్ధిదారుడి వరకు చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము , టీడీపీ మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, బీజేపీ మండల అధ్యక్షులు గుట్ల రాంబాబు , బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి,ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, సత్యవరప్రసాద్ రెడ్డి, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు జగదీష్, అప్పారావు, మోహన్, గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ పైథా దుర్గ, బట్టు సుబాకర్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డిజిటల్ యూనివర్సిటీ ద్వారా ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్య - ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 02,**



ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్యను వారి ఇంటి వద్దకే అందించేందుకే డిజిటల్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ వెల్లడించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సోమవారం లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (MeitY) కింద పనిచేసే స్వయంప్రతిపత్తి గల సంస్థ అయిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (NIELIT), అక్టోబర్ 2025లో "చీ×జూ×ు డిజిటల్ యూనివర్సిటీ (NDU) ప్లాట్‌ఫామ్"ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీని కార్యక్రమాలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ సమాధానం ఇస్తూ"NIELIT డిజిటల్ యూనివర్సిటీ ప్లాట్‌ఫామ్" అనేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో ఆన్‌లైన్ మరియు మిశ్రమ నైపుణ్య-ఆధారిత కోర్సులను అందించడానికి ఒక డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ అని పేర్కొన్నారు. సెమీకండక్టర్ డిజైన్, సైబర్ సెక్యూరిటీ, సైబర్ ఫోరెన్సిక్స్, ఇండస్ట్రీ 4.0 మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న డొమైన్‌లలో రియల్-టైమ్ ప్రయోగాల కోసం ఈ ప్లాట్‌ఫామ్ వర్చువల్ ల్యాబ్‌లను కూడా కలిగి ఉన్నట్లు తెలిపారు. ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోని కోర్సులు నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ (NSQF)కి అనుగుణంగా ఉంటాయి. క్రెడిట్‌లను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ABC)కి బదిలీ చేయబడతాయి.ప్రస్తుతం చీణఖ ప్లాట్‌ఫామ్‌లో 100 కంటే ఎక్కువ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పిన కేంద్ర మంత్రి, వీటిని దేశవ్యాప్తంగా NIELIT యొక్క 56 కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. అంతేగాకుండా కోర్సులను నేర్చుకోవడంతోపాటు వారు తిరిగి నైపుణ్యాన్ని పెంచుకోవడం మరియు ఉపాధికి అవకాశాలను పొందటానికి "స్వయం ప్లస్" (SWAYAM) ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. స్వయం ప్లస్ ద్వారా ఇప్పటివరకూ ప్రముఖ పరిశ్రమలతో 89 కంటే ఎక్కువ అవగాహన ఒప్పందాలపై సంతకం చేసినట్లు, ఇప్పటివరకూ 4.84 లక్షల మంది తమ నైపుణ్య పెంపుదల కోసం దీనిలో పేర్లు నమోదు చేసుకున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఇచ్చిన సమాధానంలో కేంద్ర మంత్రి వెల్లడించారు.

# వెల్వడంలో మహాశివరాత్రి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్..

**మైలవరం ఫిబ్రవరి 2: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**



ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడంలో మహాశివరాత్రి సందర్భంగా లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డి బాలిరెడ్డి పేరు మీదుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో వీరంకి శ్రీధర్ మాట్లాడుతూ మన వెల్వడం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ మొదటి సారి నిర్వహించడం చాలా సంతోషకారంగా ఉందన్నారు.

తోట తిరుపతిరావు , మాట్లాడుతూ మన కమిటీ కుర్రోళ్ళు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాలని నన్ను సంప్రదించగా ఈ విషయమై నేను లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి కి విన్నపించగా వారు మహాశివరాత్రి సందర్భంగా మొట్టమొదటిసారిగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి దోహదపడ్డారు.మన గ్రామంలో మొట్టమొదటిసారి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. వచ్చే ఏడాది మరింత గ్రాండ్ గా నిర్వహించాలని వారు విజ్ఞప్తిచేశారు.ఈ టోర్నమెంట్ కొరకు కొంత ఆర్థిక సహాయం చేశారు.ఈ టోర్నమెంట్లో 36 టీములు పాల్గొంటున్నాయి.ఈనెల 12వ తారీకున లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

ముఖ్య అతిథులుగా ప్రవాసాంధ్రుల దుంప వెంకటేశ్వరరెడ్డి, శీలం బ్రహ్మారెడ్డి , యరమల నరసింహారెడ్డి , యరమల నారాయణరెడ్డి , వీరంకి శ్రీధర్ , పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండిస్తూ అర్ధవీడు పోలీస్ స్టేషన్‌లో టిడిపి ఫిర్యాదు



**అర్ధవీడు, ఫిబ్రవరి 2 (జన సముద్రం న్యూస్)**

మాజీ వైఎస్ఆర్సిపి మంత్రి అంబటి రాంబాబు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అర్ధవీడు మండల టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.


సోమవారం అర్ధవీడు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అర్ధవీడు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకులపై అవమానకరమైన, ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు. రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేసే ఇటువంటి వ్యాఖ్యలపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొమెర అనంతరాములు కు శుభాకాంక్షలు తెలియజేసిన యం. శాంతి

**జనసముద్రంన్యూస్,పల్నాడు జిల్లా, మాచర్ల, జనవరి 2;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొమెర అనంతరాములు ని పల్నాడు జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాది నేటి శాంతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సినీ మ్యూజికల్ నైట్




**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 2;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి వారి 27వ వార్షికోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాలనాగేంద్ర స్వామీ దేవాలయం ప్రాంగణంలో ఆదివారం సినీ మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేశారు.

# కిక్కేస్తున్న బెల్ట్ దుకాణాలు -మద్యం బాబుల జేబులకు చిల్లులు

- బెల్ట్ దుకాణాలలో ఎమ్మార్పీ కంటే అదనంగా 50 నుండి 70 వసూళ్లు
-పట్టించుకోని ఎక్సైజ్ శాఖ, స్థానిక అధికారులు



**(రాజుపాలెం)(జన సముద్రం)( నాయక్)**

చుక్క.కిక్కుతో పల్లెల్లో నేడు ట్రెండ్‌గా మారిపోయింది. వేకువజాము మొదలు.. అర్ధరాత్రి వరకు.. చీప్ లిక్కర్ నుంచి ఓల్డ్ అడ్మిరల్ (ముసలోడి) మందు,ఐబి, ఎం సి విస్కీ నుండి కింగ్ ఫిషర్ బీరు వరకుఏ బ్రాండ్ కావాలన్నా.. కేరాఫ్ అడ్రస్ బెల్ట్‌షాపులలోనే దొరికే విధంగా తయారైంది.వైన్ షాపులు వారు మద్యం బాబులు ఏ మందు బాగుందని తాగుతారో అదే బెల్ట్ దుకాణాలలో విచ్చలవిడిగా దొరుకుతున్నాయి. పేద, మధ్యతరగతి తరగతి కుటుంబాల్లోని మందుబాబుల 'బెల్ట్' తీస్తున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పల్లెల్లో గుడి బడి ఉందన్న సంగతే మర్చిపోయి ఎక్కడబడితే అక్కడ బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. ప్రతి గ్రామంలో గల్లీకొక దుకాణం ఉందంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం, అధికారుల నిఘా లేకపోవడంతో బెల్ట్ దుకాణాల దందా జోరుగా సాగుతున్నది. సత్తనపల్లి నియోజకవర్గంలోని సత్తనపల్లిఎక్సైజ్ శాఖ పరిధిలోని రాజుపాలెం మండలంలో చిన్న, పెద్ద గ్రామాలు కలుపుకొని దాదాపు మూడు నుండి ఆపైన బెల్ట్ దుకాణాలు ఉన్నాయి.బెల్ట్ దుకాణాల వల్ల గ్రామాల్లో పరిస్థితి మరీ దారుణంగా మారిపోయింది. చాలా వరకు దుకాణాలు, చిల్లర బంకులు,బడ్డీకొట్టులు హోటల్ లలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండడంతో ఎల్లప్పుడూ మద్యం అందుబాటులో ఉంటున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బెల్టుషాపుల్లో గ్లాసులు ,వాటర్ తో పాటు సిట్టింగ్ సౌకర్యంతో, టచింగ్ లాంటి, తినుబండారాలు అందుబాటులో ఉండటంతో కాసులు కురిపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ స్క్వాడ్ లో పట్టుపడితే వారి వద్ద దొరికిన మందు బాటిల్ తీసుకొని ఆధార్ కార్డు నమోదు చేసుకొని కేసు నమోదు చేస్తున్నా బెల్ట్ దుకాణాలు నిర్వహించేవారిలో ఎటువంటి భయం లేకుండా మరుసటి రోజు నుండే మరలా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరు ఏవిధంగా ఉందో ఇట్టే అర్థం మౌతుంది. గతంలో మద్యం అమ్మిన వారు దొరికితే ఏ వారిపై కేసు నమోదు చేసి కోర్టు ద్వారా జైలుకు వెళ్లిన పరిస్థితులు లేకపోలేదని మరి నేడు అటువంటి పరిస్థితి లేవని మండల ప్రజ లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**బెల్ట్ దుకాణాలతో కుటుంబాలు చిన్నాభిన్నం**

గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు అందుబాటులో ఉండటంతో తెల్లవారంగానే మందుబాబుల బెల్ట్ దుకాణాల వద్ద తచ్చాడుతున్నారు. సాయంత్రం కూలీ డబ్బులు చేతికి రాగానే నేరు గా బెల్ట్ దుకాణాలకు వెళ్తున్నారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం వైన్స్ నుంచి మాత్రమే మద్యాన్ని కొనుగోలు చేయాలి. ఎక్కువ మొ త్తంలో మద్యాన్ని ఇండ్లల్లో నిల్వ ఉంచుకోకూడదు. నిబంధనలకు విరుద్దంగా నిల్వ ఉంచితే మద్యాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తారు.

ఇంతటి కఠినమైన నిబంధనలు ఉన్నా వైన్ షాపుల వారి లాభార్జన కోసం బహిరంగంగా బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసుకొని మ ద్యం అమ్ముతున్నారంటే అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతున్నది.ఎమ్మార్పి కంటే 50నుండి 70 రూపాయలు వసూలు చేస్తూ పేదోడి జేబులు కు చిల్లులు పెడుతున్నారు.మద్యం క్రయవిక్రయాలపై నిబంధనలు అమలు చేయాల్సిన ఎక్సైజ్‌శాఖ చూసీ చూడనట్లు ఉండటం వెనుక కారణం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇకనైనా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్, రాష్ట్ర విజిలెన్స్ అధికారులు స్పందించి గ్రామాల్లో విచ్చలవిడిగా 50 నుండి 70 రూపాయలు వసూలు చేస్తున్న బెల్ట్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఆరుగొలను సొసైటీలో అవకతవకలపై విచారణ

- జనసేన నాయకుల సమక్షంలో ఎంక్వయిరీ
- విచారణపై సర్వత్రా అనుమానాలు
- కార్యదర్శి లేకుండా అవినీతి జరిగినా..?

**తాడేపల్లిగూడెం, (జన సముద్రం న్యూస్ ప్రతినిధి)**

తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్ సొసైటీ) లో జరిగిన అవకతవకలపై తణుకు సబ్ డివిజన్ అసిస్టెంట్ రిజిస్టర్ జె వెంకటేశ్వరరావుసోమవారంవిచారణనిర్వహించారు. ఈ సొసైటీలో సుమారు 45 లక్షల 62 వేల 600 రూపాయలు అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదు అందిందని దీనిపై విచారణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుమారు నాలుగు నెలల పాటు విచారణ నిర్వహించాల్సి ఉందని ఈ ఫిర్యాదు పై ఎవరెవరు ఉన్నారు వారికి ఆర్థికంగా చేసిన పనికి సొమ్ములు అందాయా లేదా అనేది విచారణ చేస్తున్నామని తెలిపారు. ఈ విచారణలో అవకతవకలు జరిగినట్లు తేలితే 47 సెక్షన్ ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వెంకటేశ్వర చెప్పారు. ఈ సొసైటీలో అవకతవకలపై సెక్రటరీ ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. చీటింగ్, ఫోర్జరీ లాంటి సెక్షన్ కూడా సంబంధిత సెక్రటరీ పై ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా ఈ అవకతవకలో వినియోగించిన బిల్ బుక్ ల, రసీదు పుస్తకాలు స్వాధీనం తీసుకుంటామని తెలిపారు.

ఈ నిధుల అవతవకలపై సంబంధిత బోర్డు లో ఎవరెవరైతే ఉన్నారో వారందరినీ బాధ్యులు చేస్తామని చెప్పారు. తాను విచారణ చేసి జిల్లా సహకార శాఖ అధికారులకు అందజేస్తామని వెంకటేశ్వర చెప్పారు. ఈ సంఘటనపై రిజిస్టర్, జిల్లా కోపరేటివ్ అధికారి, సహకార కమిషనర్ తదితరులు విచారణ చేస్తారని వారందరికీ నివేదికలు పంపుతామని వెంకటేశ్వరరావు తెలిపారు. అయితే ఈ విచారణ లో ఆరుగొలను, దండగర, కొత్తూరు గ్రామాలకు చెందిన రైతులు, ఐకెపి సేకరించి సమయంలో పనిచేసిన కూలీలను కూడా విచారణ అధికారి పిలిచి విచారించారు, వారి వద్ద నుండి వాంగ్మూలాలను తీసుకున్నారు. ఈ విచారణ చేసే అధికారి వెంకటేశ్వరరావు కొంతమంది జనసేన నాయకులను సొసైటీ చైర్ పర్సన్ ను తను విచారణ చేసి గదిలో నుంచి విచారించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఆపదలో ఉన్న భక్తులను ఆదుకునే ఆపద్బాంధవుడు..

- -కొలిచే వారికి కొంగు బంగారంగా.
- -గొప్ప మహిమాన్వితుడు బొబ్బిలి కుంట అంజన్న!.
- -మతసామ రస్యానికి అంజన్న జాతర చిహ్నం.
- -పూర్వం ఆ గ్రామంలో కరువు విలయతాండవం.
- -నేడే ఆపిలేపల్లిలో అంజన్న బ్రహ్మ రథోత్సవం.
- -అహంకారంతో నడిచే వారికి నడ్డి విరిచేలా బుద్ధి చెప్పే మా శక్తివంతుడు.
- -విశేషంగా ఈ జాతరకు తరలివస్తున్న భక్తులు...

**కుందుర్పి, జనసముద్రం ఫిబ్రవరి 02, న్యూస్ ;**

ఆపదలో ఉన్న భక్తాధులను ఆ స్వామి వారిని శరణ, శరణు అని భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో శ్రీ బొబ్బిలికుంట అంజన్న స్వామి వారిని కోరితే అపదలో వున్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు లా అంజన్న చల్లగా రక్షించేలా కాపాడుతాడు అనడంలో అతిశక్తి లేదు. అనంతపురం జిల్లాకు 87 కిలోమీటర్ల దూరంలో కళ్యాణదుర్గం తాలూకాలోని కుందుర్పి మండలంలోని ఆపిలేపల్లి గ్రామంలో శ్రీ బొబ్బలకుంట ఆంజనేయ స్వామి సుందరమైన ఆలయం వెలిసినది. ఆలయం గర్భగుడి రెండు ప్రాకారాలతో రాతి కట్టడాలుతో దేవాలయం వెలిసింది. అంజన్న కొలువుదీరేలా దక్షిణ దిశగా ముఖ ద్వారంతో వెలిశాడు. ఈ ఆలయం విశాలమైన ప్రహరి గోడల మధ్యన గ్రామ చివరన ప్రశాంతమైన వాతావరణంలో వెలిసింది. బొబ్బిలి కుంట అంజన్న గొప్ప మహిమాన్వితుడుగా వెరిజల్లుతున్నాడు. స్వామివారిని భక్తులు శనివారం, సోమవారం, భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో పూజిస్తే కొలిచినచో భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ఆయన విరజల్లుతున్నాడు. అంతేకా కుండా అంజనీ పుత్రుడును దూర ప్రాంతాలకు ప్రయాణించే వారికి రామబంటుడై ఉండి ఆపద్బాంధవుడిగా నిలుస్తాడు. ఆపదలో ఉన్న తన భక్తులను స్వామివారు నన్ను రక్షించాలని తనకు నీవే దిక్కు అని శరణు కోరితే అలాంటి వారికి తప్పకుండా ఆదుకునే అనాధ రక్షకుడు ఆపద్బాంధవుడు ప్రసన్న పుత్రుడు, పవని పుత్రుడు, బొబ్బిలి కుంట అంజన్న. అహంకారంతో నడిచేవారికి నడ్డి విరిచేలా తగిన రీతిలో బుద్ధి చెప్పే మహాశక్తివంతుడు, బలవంతుడు, హనుమంతుడు , అంజనీ పుత్రుడు. ఈ ఆలయం ఎదట ధ్వజస్తంభం వెలసినది. భక్తులు కోరిన కోర్కెల తీర్చే దేవుడిగా అంజన్న పేరుగాంచాడు. ఈ జాతర శాంతి యుతంగా పేరు ఉన్న ఆపిలేపల్లి మండలంలోనే పేరుగాంచినది. ఈ జాతర నాలుగు రోజులపాటు కోనసాగుతుంది. ఈ జాతరకు అధిక సంఖ్యలో భక్తాలు తరలివచ్చి మొక్కలు తీర్చుకుంటారు. ప్రతి ఏటా మాఘ మాసంలో చల్లదనంను ఇచ్చే నిండు పౌర్ణమి నాడు అర్ధరాత్రి సమయంలో వెన్నెల వెలుగుల్లో ఎటుచూసిన వేలాది మంది భక్తజనం మధ్యన వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ అంజన్న రథోత్సవం అత్యంత వైభవపేతంగా భక్తుల దూళోత్సవం కార్యక్రమం చేపట్టుతారు. ఈ జాతర పశ్చమ రోజులు ముందు నుంచే గ్రామ నడిబొడ్డన ఉన్న ఓబుల దేవాలయం నుండి పల్లకిలో సుందరంగా అలంకరించిన అంజన్న విష్ణుమూర్తి దేవస్థానం వరకు తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆన వాయితీగా వస్తోంది. సంతానం లేని దంపతులకు ఆ స్వామివారి పళ్ళు ,పూజలు సమర్పించే మొక్కలు కడితే సంతాన ప్రాప్తి కలుగుతుందని గ్రామస్తులు భక్తులు గట్టి నమ్మకం కలదు. మొక్కులతో రధము ముందు చిన్నారులతో పొర్ల దండాలు పెట్టించి భక్తి భావాన్ని చాటుకుంటారు. ఇలా క్రమం తప్పకుండా గ్రామం నుంచే కాక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఆ గ్రామస్తులు సైతం ఈ జాతర మహోత్సవాలును తప్పకుండా ఇక్కడికి తిలకించడానికి విచ్చేస్తారు. ఈ జాతర మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. హిందూ ,ముస్లింలు ఇరువురు కలిసి ఐక్యంగా జాతర నిర్వహించుకొంటారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నా అనంతరం స్వామి వారు వెళుతారు. అంజన్న స్వామి వారి ప్రాసస్త్యం లోకి వెళితే ఆ గ్రామ పెద్దలు తెలిపిన సమాచారం మేరకు ఇలా. పూర్వం ఆనాడు అపిలే పల్లెలో కరువు గ్రామంలో విళయతాండం చేసినప్పుడు. ఆ గ్రామస్తులు మన్ను ఏదో మట్టి కత్తాలి మట్టలు చెక్కని తిని జాతర నిర్వహించినట్టు పూర్వ గ్రామ పెద్దలు వచ్చే కథనం. ఈ బ్రహ్మ రథోత్సవం ప్రతి ఇంటి నుండి ఒకరు ఉపవాస దీక్షలు చేపట్టి ఆ రాత్రి రధాన్ని లాగిన అనంతరం భక్తులు దీక్షలను విరమిస్తారు. అందుకే ఆ గ్రామంలోహనుమంతు,ఆంజనేయ ,రామాంజనేయ, అంజనమ్మ ,బొమ్మలింగ, ఓబులేసు, తదితర నామాల గల పేర్లు కలవారే అధికంగా గ్రామంలో ఉండటం విశేషం. ఓబులేసు, దుర్గమ్మ ,తిమ్మప్ప, కుందుర్పమ్మ ,రామ దేవాలయం, విష్ణువును పూజిస్తారు. అంజన్న స్వామి ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించి బొబ్బిలి కుంట నుంచి అతి రాతి పెద్ద బండను ఆయగాళ్లు మంచి వాళ్ళు చేతులతో తీసుకొచ్చి, ఆ గ్రామం దాటాక వారు సేదు తీరడానికి రాతిబండను ఆలయం ప్రస్తుతం ఉన్న చోటు నిలిపారు. అనంతరం రాతి బండను నిలువుగా ఉంచి చేతులతో తీసుకుపోవడానికి వారు ప్రయత్నించారు. రాతిబండ భూమిలోనికి దిగబడి పోయిందని తెలిపారు. దీంతో అక్కడే అంజన్న స్వామి వారిని ప్రతిష్టించి ఆలయం నిర్మించినట్టు పూర్వీకుల కథనం ద్వారా సమాచారం తెలిసింది. అపిలేపల్లి గ్రామ రథోత్సవం ఒక ప్రత్యేక విశిష్టత ఉంది. ఈ జాతర ముస్లింలు హిందువులు ఐక్యంగా ఉపవాస దీక్షలతో స్వామివారిని పూలమాలలు వేసి ఘనంగా పూజించి కొలుస్తారు. రథోత్సవాన్ని గోవింద నామస్మరణంతో జై చిరంజీవ, అంజనీ పుత్రుడు, పవనీపుత్రుడా,మారుతీ, ప్రసన్నాంజనేయ ,వాయిసేన తదితర నామస్మరణలతో భక్తులు రథోత్సవాన్ని లాగి భక్తి భావాన్ని చాటుకుంటారు. అన్ని కులాల వారు కులమతాలకు అతీతంగా రాజకీయాల అతితంగా కలిసి ఐక్యంగా జాతర నిర్వహిస్తారు. ఈ బ్రహ్మరథంగా రథోత్సవాన్ని పూలు తీరని రంగురంగుల పూలతో విద్యుత్తు రంగుల రంగుల దీపాలతో సర్వాంగ సుందరంగా పచ్చటి తోరణాలతో ముస్తాబు చేస్తారు. ఆంజనేయ, ప్రసన్నాంజనేయ ,గోవింద నామ స్మరణలతో బ్రహ్మరథోత్సవం స్థానిక బస్టాండ్ ప్రాంగణం గ్రామ చివరన ఆలయం వరకు ప్రధాన రహదారి గుండా లాగి తిరిగి యతాస్థానానికి మంగళ వాయిద్యాలనడమ చేరుస్తారు. అంజన్న జాతర వేడుకలను తిలకించడానికి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ,నుంచి కాక తెలంగాణ, రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులు అవుతారని ఆలయ కమిటీ ,నిర్వాహకులు, ధర్మకర్త, గ్రామ సర్పంచ్, తదితరులు పేర్కొన్నారు.

# పొగాకు రైతుల విజయం: 18 శాతం పన్ను రద్దుపై హర్షం

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్ :**

పొగాకు ఉత్పత్తులపై పెంచిన 18 శాతం పన్నును కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ గెజిట్ విడుదల చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ముగ్గళ్ళ గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు గెద్దం తిమ్మారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు ఈ వివరాలను వెల్లడించారు. ఇటీవల కేంద్రం పొగాకు ముడిసరుకుపై పన్ను పెంచడంతో ధరలు తగ్గిపోతాయని రైతులు ఆందోళన చెందారు. దీనివల్ల ప్రతి రైతు వంద రూపాయల్లో సుమారు రూ. 18




వరకు నష్టపోయే పరిస్థితి నెలకొంది. సమస్యను రైతులు బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎమ్మెల్యే బలరామకృష్ణల దృష్టికి తీసుకెళ్లగా, వారు ఎంపీ పురందేశ్వరితో చర్చించారు. ఎంపీ పురందేశ్వరి ఆరుగురు రైతు ప్రతినిధులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చలు జరిపారు. రైతుల ఇబ్బందులను వివరించడంతో ఆమె సానుకూలంగా స్పందించారు. పన్ను రద్దు చేస్తూ తాజాగా గెజిట్ విడుదల కావడంతో రైతుల హర్షం వ్యక్తం చేశారు. తమ ఓటు విలువ నేడు నిరూపితమైందని ఈ సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిలినేని కృష్ణ చైతన్య బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, మట్టాడి వెంకటరమణ, గూడపాటి జయరాం, బిక్కిన సతీష్, గెద్దం రామారావు, గెద్దం వెంకట్రావు, ముసునూరి శేషయ్య, గెద్దం కృష్ణ, మల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద ఆరోగ్య కేంద్రం స్వర్ణోత్సవ వేడుకలు: రూ. 10 లక్షల విరాళం అందించిన కంబాల

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్ :**

గత 50 ఏళ్లుగా కుష్టు వ్యాధి నివారణకు, రోగుల సేవా కార్యక్రమాలకు అంకితమైన శ్రీ వివేకానంద మహారోగిఆరోగ్యకేంద్రంప్రస్థానంఅభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. ప్రభుత్వంతో స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని, ఈ కేంద్రానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణతో పాటు సామాజిక సేవలో ఈ కేంద్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్రానికి అవసరమైన రోడ్డు, డ్రైనేజీ పనులను పుష్కరాల లోపు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రకటించారు. బిజెపి నాయకుడు కంబాల శ్రీనివాసరావు సంస్థ అభివృద్ధి కోసం రూ. 10 లక్షల విరాళం ప్రకటించి, అందులో భాగంగా రూ. లక్ష చెక్కును అందజేశారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ ఎంపీ లాడ్స్ నిధుల నుంచి చెరో రూ. 50 లక్షలతో



20 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఆనంద స్వరూప్ అడవాని రూ. 25 లక్షల సాయం అందించారు. కేంద్రం కార్యదర్శి కె.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, పేదల కోసం సామాజిక భవనం, ఔషధ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో పతివాడ రామరాజు, ఓలేటి



సత్యనారాయణ, డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆవులు కుంట వారి అద్భుత భారీ అన్నదానం



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 02**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం ఉర్లగడ్డ పోడు పంచాయతీ, గజ్జల వారి పల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు ఆవులకుంట రాములమ్మ 13వ వర్ధంతి సందర్భంగా ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు, గ్రామపంచాయతీ పాపి రెడ్డి పల్లి సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు కీర్తిశేషులు ఆవులకుంట రాములమ్మ కుమారుడు ఆవులకుంట రమణయ్య, కోడలు ఆవులకుంట గీతా కుమారుడు ఆవులు కుంట సుబ్రహ్మణ్యం, కోడలు ఆవులకుంట అలేఖ్య కుమారుడు ఆవుల కుంట వెంకటేష్, కోడలు ఆవులకుంట లలిత ఆవుల కుంట, సిద్దయ్య, కోడలు ఆవులకుంట లక్ష్మి కుమార్తె పుల్లగంటి వెంకటరత్నమ్మ అల్లుడు పుల్లగంటి శివరామకృష్ణ మరియు మనవళ్లు మనవరాళ్లు కుటుంబ సమేతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చేరుకొని అందరి చేతుల మీదుగా అద్భుతమైన ప్రత్యేకమైన అన్నదానం వడ్డించారు ఆశ్రమంలోని చిన్నారుల బాల బాలికల, దివ్యాంగుల,వృద్ధుల మహిళల వయోవృద్ధ పురుషుల మొదలగు వారు ఆకలి తీర్చుకున్నారు

ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరు పిల్లల పుట్టిన రోజులకు పెద్దల పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9703105755,9030068619, 7382868619,8501005384,9440883354,789360391,9052577732,7286074487.

# మున్సిపల్ స్కూల్స్ స్లీపర్స్ జీతాలు వెంటనే చెల్లించాలి యూనియన్ గౌరవ అధ్యక్షులు దానవరప్రసాద్ డిమాండ్"

**తాడేపల్లిగూడెం (జన సముద్రం న్యూస్ ప్రతినిధి) :**




మున్సిపల్ స్కూల్స్ సిపర్స్ కు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు ఈరోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు ఐఎఫ్ టి యు నాయకులు దానవరప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ స్కూల్స్ సిపర్స్ కు గత ఏడు నెలల నుండి జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గత ఏడు నెలల నుండి జీతాలు రాక వీరు ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేసి వెంటనే జీతాలు ఇప్పించవలసిందిగా మరియు రోజుకి 10 గంటల వరకు పనిచేస్తున్న స్కూల్ ఆయాలకు ఇప్పటికిస్తున్న నెలకి 4000/- రూపాయలు ఏ విధంగా సరిపోతుందని జీవో నెంబర్ 193 ప్రకారం ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలని ఈ విషయంలో ప్రభుత్వానికి తెలియజేసి వీళ్ళకి న్యాయం చేయాలని రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర వస్తువు ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నాయని ఇటువంటి పరిస్థితుల్లో పెరుగుతున్న ధరలు అనుగుణంగా సమాజంలో గౌరవంగా బతికే విధంగా తమరు మా సాధక బాధకాలు ప్రభుత్వానికి తెలియజేసి మా సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ గారిని కోరడమైనది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నాలుగు రోజుల్లో పెండింగ్ జీతాలు ఇస్తానని మీ సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు షేక్ పాతి మునిషా, సన్నిగంటి కోటేశ్వరరావు, పాప రత్నం, గౌరీ రత్నం, గోపి సత్తమ్మ, ఎల్ సత్యవతి, డి కనకదుర్గ, నాగమణి,సత్యవతి,దుర్గ,మంగ, కే వెంకటలక్ష్మి జి రమాదేవి వి వరలక్ష్మి, కే కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు అరెస్ట్ 14 రోజుల పాటు రిమాండ్..!



**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 2;**

ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులు అంబటి రాంబాబు వివిధ ప్రాంతాల్లో కేసులు నమోదు కావటం తో అరెస్టు చేసి 14 రోజుల పాటు రిమాండ్ విధించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. అయన్ని పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించటం జరిగింది.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్ర సమ్మెను జయప్రదం చేయండి

## కార్మిక సంఘ రైతు సంఘ నాయకులు పిలుపు




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట ఫిబ్రవరి 2;**

పల్నాడు విజ్ఞాన్ కేంద్రంలో ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని

కార్మిక సంఘాలు రైతు సంఘాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నర్సరావుపేట పట్టణంలో సమావేశం జరిగింది. ఫిబ్రవరి 5వ తేదీ లోపు ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలని అదేవిధంగా ఫిబ్రవరి 9వ తేదీన అన్ని నియోజకవర్గాలలో బైక్ ర్యాలీలు చేపట్టాలని, ఫిబ్రవరి 12న అన్ని నియోజకవర్గాలలో సమ్మెను జయప్రదం చేస్తూ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలు విన్నాడాలని, లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని దినాన్నాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్స్ జరిగే సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు, నాయక్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ గోపాలరావు, సిఐటియు జిల్లా నాయకులు విజయ్ కుమార్, హనుమంతు రెడ్డి,డి.శివ కుమార్, కామినేని రామారావు, రవి,ఏఐటియుసి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, కోయి శీను, ఎస్.కె చిన్న జాను సైదా, సిహెచ్.నాగేశ్వరావు, యు. రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ఆటోలపై ఆర్‌టీఏ అధికారుల కొరడా

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్ :**




తూర్పుగోదావరి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల విద్యార్థులను తరలిస్తున్న ఆటోలపై రవాణా శాఖ అధికారులు సోమవారం కొరడా ఝుళిపించారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రత్యేక తనిఖీలలో మొత్తం 11 ఆటోలపై కేసులు నమోదు చేయగా, అందులో 7 ఆటోలను సీజ్ చేసినట్లు జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ తెలిపారు.

పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇలాంటి నిర్లక్ష్యం ప్రాణాలకే ముప్పు అని హెచ్చరించారు. ఇకపై తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కుటుంబాల్లో తీరని దుఃఖాన్ని మిగిలిస్తుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం,ఫిబ్రవరి,03,2026

## సీతానగరం కస్తూర్బా ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

**తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్ :**
సీతానగరంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.
రామకృష్ణ మిషన్ మరియు వేమగిరి పరమహంస యోగానంద కంటి వైద్యాలయం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ రాయుడు శ్రీనివాస్, సత్యం రమేష్ బాబు సుమారు 250 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మెరుగైన కంటి చికిత్స కోసం 11 మందిని వేమగిరి ఆస్పత్రికి తరలించారు. ఈ శిబిరానికి తణుకుకు చెందిన డాక్టర్ ఆళ్ల సుబ్బారావు సహకారం



అందించారు.
ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు జి. సుశీల, వై. వెంకటనారాయణ, కె. శ్రీనివాస్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.


## ఫిబ్రవరి 8న మెగా జాబ్ మేళా



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్ :**
ఫిబ్రవరి 8వ తేదీ (ఆదివారం) రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సీతానగరం జనసైనికులు మీడియా సమావేశంలో తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 60 ప్రముఖ కంపెనీలు, 3వేల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మరియు పీజీ పూర్తి చేసిన నిరుద్యోగ యువత ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపికైన వారికి అదే రోజు అపాయింట్మెంట్ ఆర్డర్ ను ఎమ్మెల్యే బలరామకృష్ణ చేతుల మీదుగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతానగరం సొసైటీ చైర్ పర్సన్ మట్ట వెంకటేశ్వరరావు,జనసేనా పార్టీ మండల అధ్యక్షుడు కారిచర్ల విజయశంకర్,పిడబ్ల్యుఓ వైస్ చైర్మన్ శ్రీమందపాటి జగపతి రాజు,రఘుదేవపురం సొసైటీ చైర్ పర్సన్ కవల రంగారావు,గోకాడ సూర్యావతి,గెద్దాడ త్రిమూర్తులు,రుద్రం నాగు,ముత్యాల మహేష్,రొంగల అభిరామ్ నాయుడు,మద్దం శెట్టి వీరన్న,వాకాటి సత్తిబాబు,అంబటి రాజేష్,గట్టి సత్యనారాయణ మూర్తి,పిండి వివేక్,సాంబేలపు బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

## నన్నయ వర్సిటీలో 'డిఫరెన్షియల్ ఈక్వేషన్స్' పుస్తకావిష్కరణ

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్ :**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ ప్రాంగణంలో "డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ అండ్ వెక్టర్ కాలిక్యులస్" పాఠ్యపుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ కళాశాల గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. వెంకటరావు, డాక్టర్ ఎం. ఎస్. సుస్మిత, వై. విజయ శ్రీ లు ఈ పుస్తకాన్ని రచించారు. పెన్ ప్రెస్ ఇంటర్నేషనల్ వారిచే ఈ పుస్తకం ప్రచురించడం జరిగిందని తెలిపారు. బి.టెక్ రెండవ సెమిస్టర్ విద్యార్థుల సిలబస్ ఆధారంగా, వారిలో విశ్లేషణాత్మక ఆలోచనలు పెంపొందించేలా ఈ పుస్తకాన్ని



రూపొందించారని తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ డాక్టర్ జి. వెంకటరావు ఇప్పటివరకు గణితంపై ఆరు పుస్తకాలు రాయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొని రచయితలను అభినందించారు.

## తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో 'పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం' నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల వద్ద నుండి ఎస్పీ నేరుగా 39 ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పీ, వెంటనే సంబంధిత స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి, చట్ట పరిధిలో త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. అందిన ఫిర్యాదుల్లో సివిల్ వివాదాలు, కుటుంబ సమస్యలు, మోసం మరియు ఘర్షణలకు సంబంధించిన కేసులు ఉన్నాయని తెలిపారు.

## శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల (జాతర)మహోత్సవ లగ్నపత్రిక విడుదల

**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, ఫిబ్రవరి 2;**
స్వస్తశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉత్తరాయాణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణపక్షం ది. 08-03-2026 పంచమి ఆదివారం నాడు నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం జరుపుటకు యాగంటి వంశస్తులు, ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఈవో ఆదిశేష నాయుడు పెద్దల సమక్షంలో సుముహూర్తం నిర్ణయించారు.



## 4వేల మందికి నేత్ర వైద్యం.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.02.**
ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో వై.జగన్మోహనరావు మెమెరియల్, చైల్డ్ ఐకేర్, లయన్స్ డ్రిస్టిక్ సర్వీస్ ట్రస్ట్ సహకారంతో 4వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థి, విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో కళ్ల జోడు అవసరం ఉన్న వారు 300మంది ని గుర్తించారు. వారికి కళ్ల జోళ్లను జాస్తి మిథున్ కొండపల్లి నాగార్జునా స్కూల్ పూర్వ విద్యార్థిచే సోమవారం అందించారు. జిల్లా పూర్వ గవర్నర్ దేవినేని జోని కుమారి చేతుల మీదుగా విద్యార్థులకు కళ్ల జోళ్ళు పంపిణీ చేశారు. జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు మేరుగు పెరుమాళ్లు తదితరులు పాల్గొన్నారు.


## అనంతరాములు కు శుభాకాంక్షలు తెలిపిన జూలకంటి, యెనుముల

**జనసముద్రంన్యూస్,మాచర్ల, ఫిబ్రవరి 2 :**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయుచున్న కొమెర అనంతరాములు కి మాచర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల పట్టణ టిడిపి నాయకులు, యెనుముల కేశవరెడ్డి వారి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.




## ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు: జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్:**
ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని ఇన్-ఛార్జ్ జిల్లా కలెక్టర్/జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రాష్ట్ర సగటు కంటే ముందే అర్జీలను పరిష్కరించేలా జిల్లా యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. అర్జీదారులు వినతి పత్రం ఇచ్చిన వెంటనే వారికి తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ అందించాలి. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా స్పష్టమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ ప్రొబేషనరీ అధికారి కృష్ణ చైతన్య, డీఆర్వో టి. సీతారామ మూర్తి, ఆర్డీవోలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## భాస్కర్ నగర్ భూ సమస్యకు పరిష్కారం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్ :**
భాస్కర్ నగర్ సొసైటీ పరిధిలోని సర్వే నంబర్ 116 భూములను అన్‌ఫ్రీజ్ చేయించడం ద్వారా దశాబ్దాల కాలంగాఉన్నరిజిస్ట్రేషన్ల చిక్కుముడిని తొలగించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చిందని ఆయన పేర్కొన్నారు. సర్వే నంబర్ 116లో ఉన్న భూముల యజమానులు ఇకపై స్వేచ్ఛగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. సొసైటీ లేఅవుట్‌లోని ఇతర ప్లాట్లపై ప్రస్తుతం వెరిఫికేషన్ జరుగుతోందని, త్వరలోనే అవి కూడా పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. సొసైటీ భూముల్లో అవకతవకలకు పాల్పడిన వారు ఏ పార్టీ వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అమ్మకం జరగని ఖాళీ భూములను సొసైటీ లిక్విడేటర్ స్వాధీనం చేసుకుంటారని, పూర్తి వివరాలకు డి.సి.ఓ ను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. భాస్కర్ నగర్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## కేంద్ర బడ్జెట్ దేశాభివృద్ధికి దిక్సూచి: ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 2, జనసముద్రం న్యూస్ :**
ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చరిత్రాత్మకమైనదని బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర నాయకురాలు ముళ్ళపూడి రేణుక కొనియాడారు.
జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ పోలవరానికి 3,200 కోట్లు, అమరావతికి 1,500 కోట్లు కేటాయించడమే కాకుండా, రాష్ట్రంలో 3 టెక్స్టైల్ పార్కులు, విశాఖలో డిజిటల్ హబ్ ఏర్పాటు చేయనున్నారు. మౌలిక వసతుల కోసం 12 లక్షల




కోట్లు,రక్షణరంగానికి 15% నిధులు కేటాయించారు. అమరావతి, విశాఖ మీదుగా హైస్పీడ్ రైల్ కారిడార్ రానుంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా 'ఆత్మనిర్భర్' భారత్ దిశగా ఈ బడ్జెట్ రూపొందించబడింది. జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకానికి90 వేల కోట్లు కేటాయించగా, విద్య, వైద్య రంగాలు మరియు క్రీడల (ఖేల్ ఇండియా) అభివృద్ధికి పెద్దపీట వేశారు. కొబ్బరి, కోకో తోటల పునరుద్ధరణతో పాటు డైరీ, పౌల్ట్రీ, మత్స్యపరిశ్రమలకుప్రోత్సాహకాలుఅందించనున్నారు. ముళ్ళపూడి రేణుక మాట్లాడుతూ.. అమెరికా, జపాన్ వంటి దేశాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, భారత్ మాత్రం బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని, ఇన్ఫ్లేషన్ (ద్రవ్యోల్బణం) అదుపులో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి, అడబాల రామకృష్ణ మరియు ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మాలల జేఏసీమాల ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు

**మార్కాపురం, ఫిబ్రవరి 2 (జన సముద్రం న్యూస్)**
మార్కాపురం సీపీఐ భవనంలో మాలల జేఏసీ, మాల ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా దళితుల ఐక్యతను దెబ్బతీయాలనే కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీలకు జనాభా ప్రకారం 20 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.
దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా



ఖండిస్తూ, దళితుల ఐక్యత కోసం మాల సంఘాలు నిరంతరం పోరాడతాయని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మాల జేఏసీ, మాల ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## మాచర్ల పట్టణం లోని 9వ వార్డులో జరిగిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 2:**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో సోమవారం 9వ వార్డులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ మదర్ సాహెబ్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, సంబంధిత బూత్ ఇంచార్జ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.
దీనిని బట్టి "ఇది మంచి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యం ప్రజలే ప్రాధాన్యం", మాచర్ల అభివృద్ధి బాటలో మరో కీలక అడుగు అని అర్థమవుతుంది.

## పెనుగంచిప్రోలులో వైభవంగా తిరుపతమ్మ తల్లి జలబిందెల మహోత్సవం

## పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు







**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ తల్లి పెద్ద తిరునాళ్లలో భాగంగా సోమవారం అమ్మవారి జలబిందెల మహోత్సవాన్ని భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు.
ఈ వేడుకలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.
భక్తులు జలబిందెలతో ఊరేగింపుగా స్టేషన్ సెంటర్‌కు చేరుకోగా, పోలీస్ సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ఆచారం ప్రకారం ఈ జలబిందెలను పోలీస్ స్టేషన్‌లోకి తీసుకెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకున్న యార్లగడ్డ దంపతులకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విజయపురిసౌత్ సచివాలయం- 2 లో ఆధార్ క్యాంప్ ఏర్పాటు

**జనసముద్రంన్యూస్, విజయపురి సౌత్, ఫిబ్రవరి 2;**
విజయపురిసౌత్ గ్రామం లోని సచివాయాలయం-2 నందు ఫిబ్రవరి 2 నుంచి 6వ తేదీ వరకు ఆధార్ కు సంబంధించిన సర్వీసులు అందించబడును. కావున గ్రామ ప్రజలు సద్వినియోగపరచుకోగలరని కోరటమైనది.

# మాఘ పౌర్ణమి సందర్భంగా దివ్య భద్రాద్రిలో భక్తుల జై జై ధ్వనాల మధ్య అంగరంగ వైభవంగా అద్భుతంగా జరిగిన గోదావరి హారతి.







**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

గత ఆరు వారాలుగా ప్రతి ఆదివారం దివ్య క్షేత్రం భద్రాచలంలోనిర్వహిస్తున్నగోదావరిహారతిమాఘ(వ్యాస పూర్ణిమ) పూర్ణిమ సందర్భంగా ఆదివారం భక్తుల ఆనంద పరవశాల తో అంగరంగ వైభవంగా గోదావరి హారతి నిర్వహించారు. సరస్వతి శిశు మందిర్ విద్యార్థుల సంగీత, భక్తి గానా లు, హనుమాన్ చాలీసా పారాయణల మధ్య భక్తుల జై జై ధ్వనాలతో భద్రాచలం గోదావరి మాత కు నదిహారతి పౌరోహితుల మంత్రోచ్చారణలతో వైభవంగా జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో మాఘ (వ్యాస పౌర్ణమి) సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలంలోని చిన్నారులతో ప్రత్యేక భజన కార్యక్రమం మరియు భక్తి గీతాలతో భక్తుల ఓం శ్రీ రామాయ నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని కలెక్టర్ అన్నారు.

అనంతరం పురోహిత పండితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం, పూజ సామాగ్రి భక్తులనే ప్రుశింప చేసిన పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన చేసిన అనంతరం ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన అనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహోత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు

.అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, పాపకొల్లు వీర భద్రయ్య (సారపాక )దంపతులు అశోక్ కుమార్ శర్మ దంపతులు&, శ్రీనిధి గోల్డ్ షాప్ పాల్వంచ మొదలగు భక్తుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, శనగలు నైవేద్యం, సమర్పించగా ఆప్రసాదం భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి, పురోహితులకు దీక్ష వస్త్రాలు శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్& రెడీమేడ్ క్లాత్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు.

గోదావరి నదిహారతి కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులతో పాటు భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి మనిషా రాహుల్ కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూ నెం. కృష్ణ దేవస్థానం డి ఈ రవీందర్, గ్రామ పంచాయతి సిబ్బంది, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ శర్మ, పవన్ కుమార్ శర్మ, ఎం.వి శ్రీనివాస్ ,అశోక్ కుమార్ శర్మ, కాదంబరి. కృష్ణ శర్మ, భాస్కరుని సత్య ప్రసాద్ శర్మ, కాకరాల శ్రీనివాస్, కెవిఎస్ శర్మ రామాచార్యులు, తేజ, ఫణి కుమార్ శర్మ, సౌమిత్రి. కేశవ్, భద్రాద్రి కా మహారాజ్ ప్రతినిధులు, స్థానిక స్వచ్ఛంద సంస్థలు, అధిక సంఖ్యలోభక్తులు, మైనార్టీ సోదరులు ఈ హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు

# నిబంధనల ప్రకారం గ్రామాలలో ప్రభుత్వ పాలన జరగాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు
- రోడ్ల పై చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలి

**జనసముద్రం న్యూస్ :**
**ఫిబ్రవరి 02 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**





నిబంధనల ప్రకారం గ్రామాలలో ప్రభుత్వ పాలన జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ పాలనపై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామాలకు ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిందని, వీటిని వినియోగించుకుంటూ గ్రామాలలో పారిశుధ్యం పనులు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో రోడ్ల పై ఎట్టి పరిస్థితుల్లో చెత్త, ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు.

ప్రతి గ్రామం ఎంట్రన్స్ లో చెత్త కనిపిస్తుందని, ఈ పరిస్థితిలో వెంటనే మార్పు రావాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ల ను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ చెత్త సేకరణ జరగాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ బయట ఎక్కడ చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని, సేగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో వినియోగించాలని అన్నారు.

గ్రామాలలో ఎక్కడ రోడ్ల పై నీరు నిల్వ ఉండడానికి వీలు లేదని, రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసే వారిపై జరిమానాలు విధించాలని, వేసిన జరిమానాలు వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రస్తుత సంవత్సరం జీరో డెంగ్యూ కేసులు లక్ష్యంగా గ్రామాలు పని చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యా సంస్థలకు ప్రతిరోజు పంచాయతీ సిబ్బంది వెళ్లి చెత్త సేకరించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో పూర్తిస్థాయిలో విద్యుత్ స్తంభాల వద్ద మూడవ వైర్ పనులు పూర్తి కావాలని, ఎక్కడ కూడా పగలు లైట్ వెలగడానికి వీలులేదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

గ్రామ పంచాయతీలలో భవన నిర్మాణాలు, లేఔట్ లకు అనుమతులు నిబంధనల ప్రకారం జారీ కావాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా నిర్మాణాలు చేపడితే వెంటనే చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ఒత్తిడులను పట్టించుకోవద్దని, నిబంధనలకు విరుద్ధంగా ఒక్క అనుమతి కూడా జారీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

పంచాయతీ జారీ చేసిన అనుమతులకు అతిక్రమిస్తూ నిర్మాణాలు జరిగితే వెంటనే వాటిని తొలగించాలని అన్నారు. లేఔట్ అనుమతులను సకాలంలో డిస్పోజ్ చేయాలని, నిబంధనలు పాటించని పక్షంలో వెంటనే తిరస్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శుల ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు సంబంధిత కార్యదర్శులు ఎదుర్కొంటారని కలెక్టర్ హెచ్చరించారు.

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా మిషన్ భగీరథ వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఫిబ్రవరి 1 నుంచి 20 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఆపద సమయాల్లో మిషన్ భగీరథకు ప్రత్యామ్నాయంగా గ్రామాలలో అందుబాటులో ఉన్న బోర్ వెల్స్, మోటార్ల నుంచి త్రాగునీటి సరఫరాకు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు.

మిషన్ భగీరథ త్రాగునీటి లీకేజీల ద్వారా వృథాగా రోడ్డుపై నీరు వెళ్తుంది అనే వార్తలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్వాడి లలో త్రాగునీటి నాణ్యతను వారానికి ఒకసారి పరిశీలించాలని, అవసరమైన చోట అందుబాటులో ఉన్న నిధులతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన కొంత మంది లబ్ధిదారులు పలు మార్లు ఫాలో అప్ చేసినప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించడం లేదని, అలసత్వం చేస్తున్న లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన పక్షంలో రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ఆధారంగా వారికి బిల్లులు వచ్చే విధంగా ఎప్పటికప్పుడు వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు ,డి. ఎల్.పి.ఓ. దేవకీ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి భక్తుల తాకిడి.





**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.02.**

డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారి దర్శనానికి భక్తుల తాకిడి అధికమైంది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణ నడుమ వైభవంగా వేద పండితులు నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ పూజల్లో అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

# కారంపూడి మండల ప్రజా పరిషత్ ఎన్నిక సందర్భంగా జరిగిన కూటమి నాయకుల సమావేశం





**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఫిబ్రవరి 2;**

ఈ నెల 4వ తేదీన కారంపూడి మండల ప్రజా పరిషత్ ఎన్నిక సందర్భంగా సోమవారం కూటమి నాయకుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిపంగులూరి అంజయ్య, బాలినేడి శ్రీనివాసరావు, మండలం పార్టీ ప్రెసిడెంట్ గోళ్ళ సురేష్ యాదవ్, ఉన్నం లక్ష్మీనారాయణ, కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, మాదల సత్యం, మండల తెలుగు యువత మాదల శ్రీహరి, పంగులూరి లక్ష్మయ్య తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ రాష్ట్రాన్ని వైసీపీ అనే వైరస్ పట్టిపీడిస్తోంది : పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు ధ్వజం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 2;**

వైసీపీ నేతలపై పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన మాట్లాడుతూ... ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడి సృష్టించాలని వైసీపీ నేతలు చూస్తున్నారు.

వైసిపి నేతలు చేసే కుట్రలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమన్వయం పాటించాలి . కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తున్నారు. అంబటి, జోగిలాంటి వారికి కులాలు వర్తించవు. వైసీపీ బూతు రాజకీయం చేస్తోంది. రాష్ట్రాన్ని వైసీపీ వైరస్ పట్టిపీడీస్తోంది. నకిలీ మద్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చినా మాట తీరులో మార్పులేదు. అసభ్య పదజాలంతో రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారా? ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రావట్లేదని పూడా ఛైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు మండిపడ్డారు

# తర్జాతీయ మోడరన్ పెంటాతలన్ క్రీడాకారులకు ఘన సన్మానం





**విజయవాడ, జన సముద్రం ప్రతినిధి సురేష్ ఫిబ్రవరి 02**

దక్షిణాఫ్రికాలోని మోసేల్ బేలో జరిగిన మోడరన్ పెంటాత్లన్ క్రీడలో భాగమైన భయాతిల్, ట్రైయాతిల్, లేజర్ రన్ ప్రపంచ పోటీలు డిసెంబర్ 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగాయని ఆంధ్రప్రదేశ్ మోడరన్ పెంటాతలన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ తెలిపారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి భారతదేశానికి ప్రాతినిత్యం వహించిన దండు వెంకటేష్ జట్టు విభాగంలో రజత పతకం, మిక్స్ రిలే లో కాంస్య పథకం, అండర్ 15 బాలుర జట్టు విభాగంలో వీసం వెంకట నాగ సాయి కాంస్య పతకం, బాలుర బయాధిల్ జట్టు విభాగంలో ఎంఎస్ఎస్ జాశ్విన్ నాయుడు కాంస్య పథకం సాధించి దేశ గౌరవాన్ని నిలబెట్టారని అన్నారు. ఈ సందర్భంగా వీరిని సోమవారం ఉదయం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు వారి కార్యాలయంలో క్రీడాకారులను ఆత్మీయంగా అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాబ్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువ క్రీడాకారుల ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావానికి ఇవి స్పష్టమైన నిదర్శనాలని అన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ భరణి మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికపై దేశ కీర్తి ప్రతిష్టను గౌరవాన్ని నిలబెట్టిన ఈ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని ప్రపంచ స్థాయి విజయాలు పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రీడాకారులకు పోటీలను నిర్వహించి వారి క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీయాలని భరణి కోరారు. ఈ కార్యక్రమంలో కోటపాటి హరిబాబు, టెక్నికల్ డైరెక్టర్ కృష్ణ, అంతర్జాతీయ మోడల్ పంట ఆతులైన్ శిక్షకులు సాంబశివరావు, రవితేజ పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ మోడల్ పంట ఆతలేని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ రాబోయే జాతీయ క్రీడలలో విజయం సాధించాలంటే ఎప్పటినుంచే సాధన చేయాలని అప్పుడే అంతర్జాతీయ స్థాయిలో పథకాలు దేశానికి కీర్తి ప్రతిష్టలు వస్తాయని అన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram